VISALAANDHRA, VIJAYAWADA. Phone 376

ఉదయం

Regd No. H, 203

# విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందావివరాలు

| | ఏజెంటుద్వారా | పోస్టుద్వారా |
|---|---|---|
| సంవత్సరం | రు. 38 00 | రు 45 00 |
| ఆరు మాసాలు | 19 00 | 22 50 |
| మూడు మాసాలు | 9 75 | 11 25 |
| ఒక మాసం | 3 25 | 3 75 |

భారతదేశ గజిటీర్ ప్రథమ సంపుటి

న్యూఢిల్లీ, జనవరి 28

భారత దేశానికి, ప్రజలకు సంబంధించిన గజిటీర్ మొదటి సంపుటిని భారత ప్రధానమంత్రి నేడు విడుదల చేసింది

సంపుటి 15 సంచిక 295 | విజయవాడ 29-1-1966 శనివారం | 6 పేజీలు 10 పై

# కేరళలో పౌర జీవితం పూర్తిగా బంద్

## కేంద్ర ప్రభుత్వ ఆహార విధానానికి ముక్త కంఠంతో కేరళ ప్రజల నిరసన

## లక్షలాది కార్మికుల సమ్మె; సర్వత్రా హర్తాళ్; కోర్టులు బంద్; అనేకచోట్ల రైళ్ల నిలిపివేత

## తిరువనంతపురం, ఎర్నాకుళం, కాలికట్ లలో లాఠీచార్జి

తిరువనంతపురం, జనవరి 28

కేరళ రాష్ట్రమంతటా ఈవేళ పౌర జీవితం పూర్తిగా స్తంభించి పోయింది. రాష్ట్రంలోని లక్షలాది కార్మికులు సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సర్వత్రా హర్తాళ్ పూర్తిగా జయప్రదమైంది. అన్ని కోర్టులు మూసివేశారు

కమ్యూనిస్టుపార్టీ, తదితర వామపక్షాల నాయకత్వంతో ప్రారంభమైన 'కేరళ బంద్' ఉద్యమంలో చివరకు ప్రదేశ్ కాంగ్రెసు సంఘం, వ్యాపార వర్గాలు సైతం పాల్గొన్నాయి.

కోజికోడ్‌లో జిల్లా కాంగ్రెసు, కమ్యూనిస్టు, తదితర వామపక్షాల నాయకుల సారథ్యంలో 10 వేల మంది ప్రజలు పెద్ద ప్రదర్శన జరుపుతూ కేంద్ర ఆహార మంత్రి రాజీనామా యివ్వాలని నినాదాలు చేశారు.

ఒకచోట పోలీసులు ప్రదర్శకులపై కాల్పులు జరిపారు. దీనికి సంబంధించిన వివరాలు అందలేదు. ప్రదర్శకులు దౌర్జన్యాలు జరిపారనే కారణంతో తిరువనంతపురం, ఎర్నాకుళం, కాలికట్ నగరాలలో లాఠీ చార్జీలు జరిపారు. లాఠీచార్జీలో ఇద్దరు ప్రమాదకరంగా గాయపడ్డారు.

కేరళలో నేడు హైకోర్టుతోసహా అన్ని కోర్టులు మూతపడ్డాయి. బస్సులు ఎక్కడా నడపలేదు. అనేక చోట్ల ఎక్కడా రైలు అక్కడనే నిలిచిపోయాయి. బ్యాంకు ఉద్యోగులుకూడా సమ్మెలో పాల్గొంటున్నారు.

నేటి తెల్లవారు ఝామున నాలుగు గంటలకే కేరళలోని ప్రభుత్వ బస్సులన్నీ డిపోలకు చేరాయి. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క బస్సు కూడా నేడు కంటికి కన్పించడంలేదు.

బస్సులే కాదు. టాక్సీలు కూడా తిరువనంతపురం, ఎర్నాకుళం, తదితర పట్టణాలలో మచ్చుకైనా కానరావడంలేదు.

తిరువనంతపురం, తదితర నగరాలలోని వీధులన్నింటిలోను పెద్ద పెద్ద రాతిబండలు, ఇళ్లపీటలు అడ్డుగోడలై వెలిశాయి.

తిరువనంతపురానికి చేరుతున్న అధికార వార్తల ప్రకారం నేడు కేరళలో పబ్లిక్ రైలుబండ్లు నడిచే యోగ్యతకూడా లేనట్టేనని తేలుతున్నది.

కన్నూరునుంచి మంగుళూరుకు బయలుదేరిన గూడ్సురైలుబండిని ప్రదర్శకులు ఆపివేశారు. దానిని ముందుకు కదలనివ్వడంలేదు.

తెల్లవారుఝామున కోజికోడ్ నుంచి కన్నూరు బయలుదేరిన ప్యాసెంజర్ రైలు బండిని ప్రదర్శకులు అవుటర్ సిగ్నల్‌వద్ద అడ్డగించారు.

### 40 దినపత్రికలు 'బంద్'

కేరళరాష్ట్రంలో వెలువడుతున్న మొత్తం 40 దినపత్రికల కార్యాలయాలు నేడు మూసివేయబడ్డాయి. అందుచేత నేటి సాయంత్రం గాని, రేపటి ఉదయంగాని ఏ ఒక పత్రికా వెలువడదు. కొన్ని పత్రికలు నేటి సంచికలోనే 'కేరళ బంద్' జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ, కేంద్ర ప్రభుత్వ ఆహార విధానాన్ని అతి విశదంగా విమర్శిస్తూ సంపాదకీయ వ్యాసాలు రాశాయి.

కాగా, మధురై, రామేశ్వరంలోని రైళ్ళు రాకపోకలకు ఉదయం 8 గంటల వేళవరకు ఎలాంటి విఘాతం లేదని వార్త.

తిరువనంతపురానికి రైళ్ళు రాకపోకలు యథావిధిగా నాగుతున్నాయి.

రైలు బళ్ళలో పోలీసు బందోబస్తు గట్టిగా ఏర్పాటు జేశారు.

కొచ్చిన్ రేవులో ఎగుమతి, దిగుమతులు, పూర్తిగా నిలిచిపోయాయి. రేవు కార్మికులు నేడు సమ్మెలో పాల్గొన్నారు. కార్మికసంఘాల పిలుపు ననుసరించి, కేరళలోని కార్మికులంతా 24 గంటల సార్వజనికసమ్మె జరుపుతున్నారు.

అలెప్పీ-ఎర్నాకుళం పాసింజరు ప్రాంతంలోని ఎనుము పరిశ్రమలలో పనిచేస్తున్న సుమారు 15 వేలమంది కార్మికులు పూర్తిగా సమ్మెలో పాల్గొనడంతో ప్యాకరీలన్నీ వదిలివస్తులు లేకుండా మూతపడ్డాయి.

కొచ్చిన్, మదర్‌చెర్ రేవు పట్టణాలలో ఎగుమతి, దిగుమతి వ్యాపారం నేడు పూర్తిగా స్తంభించిపోయింది. సరుకులను రవాణాచేసే కార్మికులంతా 'కేరళబంద్'లో పాల్గొంటున్నారు.

తిరువనంతపురం, ఎర్నాకుళం, కొచ్చిన్, మదర్‌చేరి పట్టణాలలో షాపులు, హోటళ్లు, రెస్టారెంట్లు, కిల్లి బడ్డీలు అన్నీ మూసివేయబడ్డాయి.

ఎర్నాకుళం జిల్లాలోని ప్రయివేట్ బస్సులు కూడా నిలిచిపోయాయి.

తిరువనంతపురంలోని యూనివర్శిటీ మున్సిపల్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లలేదు. వారు తమ ఆఫీసుల ముందు నిలబడ్డారు. రేపన్ పెంచాలని నినాదాలు చేశారు. "అత్యావశ్యకమైన కార్మికులం.మాకు దియ్యం కావాలి" అని రాసివున్న బ్యాడ్జీలను వారు ధరించారు.

ప్రభుత్వం కాలేజీలను, స్కూళ్ళను మూసివేస్తూ ఇంతకుముందే ఉత్తర్వులు జారీచేసిన సంగతి 'విశాలాంధ్ర' పాఠకులకు విదితమే.

### శ్రీ ఎ. కె. గోపాలన్ నిరాహార దీక్ష

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆహార విధానానికి నిరసన సూచకంగా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు పి.యు.సి. సెంట్రల్ హాల్‌లో ఆరునిర్యమంలేని నిరాహార దీక్ష ప్రారంభించారు. ఆదే హాలులోని మరొక 41 మంది డిటెన్యూలు 24 గంటల నిరాహార వ్రతం పాటిస్తున్నారు. కన్నూరు జైలులోని 50 మంది డిటెన్యూలుకూడా నిరాహార వ్రతంలో పాల్గొంటున్నారు. తిరువనంతపురం జైలులోని డిటెన్యూలు సైతం నిరాహారదీక్ష పాటిస్తున్నారు.

పాలక్కాడ్ - కన్నూర్‌ల మధ్య రైళ్ళ రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి.

కోకకోడ్ నగరంలో పూర్తి హర్తాళ్ జరిగింది. టాక్సీలు, ఆటోరిక్షాలు, సైకిల్ రిక్షాలు, వ్రణవేటు బస్సులు నడుస్తున్నట్లు సూచి ఇస్తాయి. హోటళ్లు, షాపులు మూత పడ్డాయి. మున్సిపల్ కార్మికులు సమ్మెచేస్తున్నారు.

కన్నూర్ జిల్లాలో అనేకచోట్ల పెరిపోస్ ఠీగలు తెరవనీయ ఇష్టమాయని అధికారులు ఆరోపిస్తున్నారు.

తిరువనంతపురం నగరంలోగల పరిశ్రమలలో కార్మికులు పూర్తిగా సమ్మెలో పాల్గొంటున్నారు.

కాంక్రీట్ వరలను కాపాడవలసిందిగా ప్రజలను ఉద్దేశించి కేరళ గవర్నర్ శ్రీ జైన్‌తన ధర్మతో కలిసి తిరువనంతపురంలో టాపులేని కారులో తిరుగుతున్నారు.

### షాపులపై నల్లజెండాలు

క్విలన్ పట్టణంలో పూర్తి హర్తాళ్ జరిగింది. షాపు లన్నింటిపైన నేడు నల్లజెండాలు మూగుతున్నాయి. రోడ్ మీద వాహనాలు నడవడంలేదు. మున్సిపల్ కార్మికులు సమ్మెచేశారు. కోయంబేడ్ పాల సప్లయి వాన్‌లను ప్రదర్శకులు నిలువచేశారు.

జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు పోలీసు బందోబస్తు ఉన్నట్టుగా వుంది.

కేరళలోను అన్ని ప్రాంతాలలోను ప్రభుత్వ ఆఫీసులు కొద్దిమంది ఉద్యోగులతో మాత్రమే పనిచేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎర్నాకుళం పాలసరఫరా కోఆపరేటివ్ వాన్‌లు రోడ్డుపై నడవడానికి వీలులేకపోయింది. ఎక్కడ చూసినా రోడ్డుపై "అడ్డుగోడలు" కన్పిస్తున్నాయి.

కొట్టాయంలో హర్తాళ్ పూర్తిగా జయ

(మిగతా 5 వ పేజీలో)

## పోలీసు కాల్పులు

దక్షిణ మలబారులో, వడకన్ రైల్వేకు కిందిన కన్నమార్, కానర్‌గోడ్ మండలంలో పన్ను బలియనట్టుం రైలు మార్గాన్ని ప్రదర్శకులు నిరసనం చేయడానికి ప్రయత్నించారు. అక్కడ పోలీసులు కాల్పులు జరిపారు. అయితే ఈ సంఘటన వివరాలు ఇంకా అందలేదు.

### పప్పినాసరిలో గాలిలో కాల్పుల

బలియ పట్నానికి ఒక కిలోమీటర్ దూరంలోగల పప్పినాసరిలో పోలీసులు మూడు కొండు గాలిలోకి కాల్పులు జరిపారు. గూడ్సు రైలు నొక దానిని కొంతమంది కొట్టగొట్టినట్టు వార్త అందగా అక్కడికి వెళుతున్న పోలీసులకు పప్పినాసరిలో ఒక గుంపు అడ్డుకట్టింది. అందుపై గుంపును చెదరగొట్టడానికి యీ కాల్పులు జరిపినట్టు వార్త.

### దౌర్జన్యాలతో కార్మికులకు సంబంధంలేదు

#### కార్మిక నాయకుని ప్రకటన

ఎర్నాకుళం, జనవరి 28

కేరళ బంద్ కార్యక్రమం సందర్భంగా కొంతమంది ఆహార ఆందోళన ఉద్యమ ప్రదర్శకులు అనుసరిస్తున్న దౌర్జన్యధోరణులతో తమ కార్మిక సంస్థం కార్యకర్తలు ఎలాంటి సంబంధం లేదనీ, ఎర్నాకుళం జిల్లా కార్మిక సంఘ కార్యకారణ సమితి కన్వీనర్ శ్రీ సి.యన్. దేవదాస్ పత్రికా ప్రకటనద్వారా తేలిపారు.

కార్మిక ప్రదర్శనలు జరిపి, కలెక్టర్లకు ఆహారాందోళన ఉద్యమ డిమాండ్లను తెలియచేయడంవరకే తాము పరిమితమై కార్యక్రమం కొనసాగించుతున్నామని ఆయన అన్నారు.

కాలికట్ రైల్వేస్టేషన్ వద్ద గుమిగూడిన ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు యీ రాత్రి లాఠీచార్జీ జరిపారు.

కేంద్రప్రభుత్వ ఆహార విధానాన్ని అంగీకరించేంతవరకు తన నిరసన దీక్షను కొనసాగిస్తానని కాంగ్రెస్ మాజీ జాతీయ అధ్యక్షుడు శ్రీ జనార్దన్ పేదో ప్రకటనచేశారు.

## ఆంధ్రలో నూనెకోసం అన్వేషణ

### బందర్‌లో డ్రిల్లింగ్ ప్రారంభం

(విశాలాంధ్ర విలేకరి)

బందరు, జనవరి 28

ఆంధ్ర ప్రదేశ్‌లో నూనె నిల్వల కోసం నాల్గు కేంద్రాలలో నూనె, ఖనిజ వాయువుల కమిషన్ ఆధ్వర్యాన పరిశోధన ప్రారంభ మయ్యింది.

రాష్ట్రంలో నాలుగోట్ల మొదట ఎక్కువ లోతు డ్రిలింగ్ జరిపాడు.

పైపైన జరిగే డ్రిల్లింగువల్ల పర్యవసానం పుంటుందని తేలితే ఎక్కువలోతు వరకు డ్రిలింగ్ జరుపుతామని కమిషన్ ప్రతినిధి చెప్పాడు.

గుడివాడ, మాచినీడు, బందరు, ఒంగోలు ప్రాంతాలలో డ్రిలింగ్ జరుగుతుంది. బందరులో పారిజెస్టిక్ వద్ద డ్రిలింగ్ మొదలయ్యింది.

ఇక్కడ డ్రిలింగ్ 2 వారాలు పూర్తవుతుందని తెలుస్తోంది.

## శల్యావసిష్టుడైన భారత పౌరుడు

తిరువనంతపురం, జనవరి 28

ప్రభుత్వ ఆహార విధానం వలనుగా దక్కనిక్కి శల్యావసిష్టుడైన 12 యేండ్ల వయస్సు గల చియత్జీ తిరువనంతపురంలో జరిగిన ప్రదర్శనలో ఎర్నాకుళం మండల యస్. యస్. సి. కమిటీ కార్యదర్శి శ్రీ కె. యం. హంబా పైకెత్తి పట్టుకొన్నాడు. ప్రదర్శకులలో ఒకడు 4 బొమ్మల దియ్యాన్ని మూడుకట్టిన పాకెటును పట్టుకొన్నాడు.

## ఒకే కుటుంబంలో 6 గురు ఆత్మహత్య

### దారిద్ర్యంబాధ తాళలేక

మదురై, జనవరి 28

దారిద్ర్యం బాధను తాళలేక చిత్తూరు జిల్లాలోని తిరువరంకుదరం వద్ద చెరువులోపడి ఒకే కుటుంబానికి చెందిన 6 గురు ఆత్మహత్య గావించుకున్నారు.

ఈ దుర్ఘటన నిన్న తెల్లవారుఝామున జరిగింది. ఈ కుటుంబీకులు 5 గురు పిల్లలతో కలిసి, దక్షిణదేశ యాత్ర గావిస్తూ బుధవారంనాడు రామేశ్వరం నుండి మదురై వచ్చినట్లుగా పోలీస్ దర్యాప్తులో తేలింది.

పిల్లలలో ఒక్క అమ్మాయి (11 ఏండ్లు) మినహా మరణించినట్లు పిల్లల మొత్తం, ఆమెనుకు చెన్నయిలో దూకి దక్కిపోయారు.

## మురార్జీ కన్న ఇందిరాగాంధి మెరుగు

### శ్రీ సంబూద్రిపాద్ వ్యాఖ్య

(ఐ. పి. ఎ విలేకరి)

న్యూఢిల్లీ, జనవరి 27

ప్రధానమంత్రి పదవికి శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికయిన విషయమై మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ ఇ.యం.యస్ నంబూద్రిపాద్ వ్యాఖ్యానిస్తూ "శ్రీ మొరార్జీ దేశాయికన్న శ్రీమతి ఇందిరాగాంధీ మెరుగు" అన్నారు.

అయితే కాంగ్రెస్ పార్లమెంటరీ నాయకత్వానికి ఎవరు ఎన్నికవుతారనే విషయం కాకుండా కాంగ్రెస్ అనుసరించనున్న విధానాలేమిటనేది ముఖ్యమని ఆయన అన్నారు.

## భారత్ - పోలెండుల మధ్య ఓడ రవాణా వృద్ధికి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 24

భారత పోలెండుల దేశాలమధ్య ఓడ రవాణాను అభివృద్ధి పరచడానికి, ఓడ రవాణాలో అంతర్జాతీయ సహకారాన్ని సంయుక్తంగా ప్రోత్సహించడానికి కృషిచేయ గలదని ఉభయదేశాలు నేడు పునరుద్ఘటించాయి. ఇందుకు సంబంధించిన పత్రంపై నేడు ఉభయదేశాల ప్రతినిధులు సంతకాలు చేశారు.

## భుట్టోకు నేపాల్ ఆహ్వానం

కరాచీ, జనవరి 27

నేపాల్ సందర్శించ వలసిందని పాక్ విదేశాంగ మంత్రి భుట్టోను నేపాల్ విదేశాంగ మంత్రి రిసిదిన్ ఆహ్వానించారు.

ఆ ఆహ్వానాన్ని భుట్టో అంగీకరించారు. అయితే, ఎప్పటికి లేదీలు తర్వాత నిర్ణయం కాగలవట.

## పాక్ ప్రభుత్వంలో మార్పులు?

### అయూబ్ మంత్రివర్గంలో వామపక్ష నాయకులు భషానీకి స్థానం సంభవమా?

కరాచీ, జనవరి 27

అయూబ్‌ఖాన్ మంత్రివర్గంలో పెద్ద ఎత్తున మార్పులు జరుగబోతున్నవని, తూర్పుపాకిస్తాన్ వామపక్ష నాయకుడు మౌలానా భషానీ పాకిస్తాన్ మంత్రి వర్గంలో చేరే అవకాశం కలదని ఇక్కడ రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

ఇటీవల సంభవించిన అనేక పరిణామాలు, ముఖ్యంగా తాష్కెంట్ ఒప్పందం దృష్ట్యా ఈ మార్పులు జరగబోతున్నట్లు వారు వివరిస్తున్నారు.

పాకిస్తాన్‌లో పాలకపక్షమైన ముస్లిం లీగ్ ఇంతకాలం అనుసరిస్తున్న విధానంలోకూడా కొన్ని మార్పులు తప్పవని త్వరలో జరగనున్న లీగ్‌సమితి, కార్యవర్గ సమావేశాలలో విధాన సంబంధమైన మార్పులు చేస్తారని తెలుస్తున్నది.

ప్రస్తుతం పశ్చిమపాకిస్తాన్‌లో అయూబ్‌ఖాన్ వర్యటిస్తున్నారు. ఆ పర్యటన పూర్తికాగానే, పాకిస్తాన్ నాయకులను అయూబ్‌ఖాన్ సమావేశ పర్చగలరు.

ఫిబ్రవరి 2 వ తేదీన జరిగే పాక్ మంత్రివర్గ సమావేశం చాలా ముఖ్యమైనదని కాగలదని ఇక్కడ అభిజ్ఞవర్గాలవారు పేర్కొంటున్నారు.

భారత-పాక్ సంప్రదాయ, అయూబ్ అమెరికా, బ్రిటన్, పశ్చిమదేశాల పర్యటన, తాష్కెంట్ ప్రకటన వీటన్నిటి వ్యవహారంగా పాక్ పాలక పక్షమైన ముస్లింలీగ్ విధానంలో మార్పులు తప్పనిసరి అవుతున్నాయి! ఇక్కడ రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

తాష్కెంట్ ప్రకటనను ఇంతవరకు బాహాటంగా వ్యతిరేకించని ప్రతిపక్ష నాయకులను కొందరిని అయూబ్‌ఖాన్ తన మంత్రివర్గంలోకి తీసుకొని, తన ప్రభుత్వ పునాదిని విస్తృతపరచుకున్నట్లు తెలుస్తున్నది. ఇలాంటి వారిలో మౌలానా భషానీ ఒకరు కావచ్చునని కొంటున్నారు.

## భారత్ టాంజానియా దేశాల ఒప్పందాలు

### వాణిజ్య, విద్యా, ఆర్థికరంగాలలో సహకరించుకోడానికి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 28

వ్యాపార, విద్యా, సాంకేతిక, ఆర్థికరంగాలలో దీర్ఘకాలిక ప్రాతిపదికపై సహకరించుకోవడానికి అంగీకరిస్తూ భారత-టాంజానియాదేశాలు నేడు ఒప్పందాలు చేసుకొన్నాయి.

ఆర్థిక స్నేహ సహకార ఒప్పందంపై భారత విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్, వాణిజ్య ఒప్పందంపై వాణిజ్యమంత్రి మహాదేవ్‌షా పంతకాలు చేశారు. రెండు ఒప్పందాలపైన టాంజానియా తరపున ఆ దేశ వాణిజ్య సహకార మంత్రి శ్రీ ఎ. యం బాబూ సంతకాలు చేశారు. వాణిజ్యఒప్పందం ప్రకారం ఉభయదేశాలమధ్య వ్యాపారం పదికోట్లనుండి 16 కోట్ల 60 లక్షలకు పెరుగుతుంది.

ఈఒప్పందాలు కుదుర్చుకొనడంతో ఉభయదేశాల మధ్య స్నేహసంబంధాలు మరింత బలపడగలవని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. "రొడీషియాలోను, దక్షిణాఫ్రికాలోను, అఫ్రికా ఖండంలోని ఇతర వలసల్లోని అల్పసంఖ్యాకులైన నల్లజాతివారి స్వతంత్రదేశపుగుర్తింపును మా సోదరులకు మా స్నేహపూర్వక హస్తం అందిస్తున్నాము" అన్నారు శ్రీ స్వరణ్‌సింగ్. ఈ ఒప్పందాలవల్ల భారత టాంజానియాలు ఆర్థిక, సాంకేతిక రంగాలలో సహకరించుకొంటాయి.

టాంజానియా, భారతదేశాలు సంయుక్తంగా పరిశ్రమలు నెలకొల్పడానికి, సాంకేతిక విద్యాలయాలలో టాంజానియా విద్యార్థులకు శిక్షణ ఇవ్వటానికి, ఒక దేశం సాంకేతిక నిపుణులు మరొక దేశానికి వెళ్లడానికి ఈ ఒప్పందం వీలుకలిగిస్తున్నది.

ఢిల్లీలో వెనుజులా రాయబారిగా బ్రిజమిన్ తెల్లతో నియమితులయ్యారు.

## భారత్-పాక్ సేనల ఉపసంహరణ

వజిర్కా, జనవరి 28

భారత-పాకిస్తాన్ సైన్యాధ్యక్షుల మధ్య ఇటీవల ఢిల్లీలో జరిగిన ఒప్పందం ప్రకారం ఇరుపక్షాల సైనికుల ఉపసంహరణ కొనసాగుతున్నది.

ఈ ప్రాంతంలో నిర్మించిన బంకర్లను, ట్రెంచీలను పాక్ సైనికులు నిర్మూలించుతున్నారు.

### పాక్ జప్తుచేసిన సరుకుల విడుదల

రావల్పిండి, జనవరి 28

గత సెప్టెంబరులో జప్తుచేసిన భారత దేశ సామగ్రిని పాకిస్తాన్ ప్రభుత్వం విడుదల చేసింది. భారత-పాకిస్తాన్ యుద్ధ సమయంలో ఓడలలో వస్తున్న భారతదేశ సామగ్రిని కరాచీరేవులో పాకిస్తాన్ ప్రభుత్వం దింపివేసి జప్తుచేసిన విషయం పాఠకులకు విదితమే.

నేడు విడుదల చేసిన సామగ్రి సినిమా, శాస్త్రీయ పరికరాలు, ఇది బ్రిటన్ నుండి మనదేశానికి వంపబడిన సరుకు.

### సి. యన్. ఝూతో పాక్ హైకమిషనర్ చర్చ

న్యూఢిల్లీ, జనవరి 28

తాష్కెంట్ ప్రకటన అమలు జరపడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి భారతదేశ విదేశాంగ కార్యదర్శి శ్రీ యూ పాకిస్తాన్ రాయబారి శ్రీహుసేన్‌తో చర్చించారని తెలుస్తున్నది.

## వియత్నాంలో మళ్లీ భీషణ పోరాటం

సైగాన్, జనవరి 28

వియత్నాంలో 15 రోజుల తరువాత నేడు మళ్లీ భీషణ పోరాటం ప్రారంభ మయింది. అమెరికన్ సైన్యాలకు వియత్నాంలో గెరిల్లాలకు మధ్య తీవ్రమైనయుద్ధం జరుగుతున్నట్లు అమెరికన్ అధికారులు నేడు తెలియ జేశారు.

రెండు ఉత్తమ సాంఘిక నాటకాలు

రవి ఆర్టు థియేటర్స్ రిజిస్టర్డ్ వారు సమర్పించు

| రక్తకన్నీరు | | కళికాలం | |
|---|---|---|---|
| 31-1-66 | ఏలూరు | 30-1-66 | ఏలూరు |
| 3-2 | ద్రాక్షారామం | 2-2 | ద్రాక్షారామం |
| 5-2 | హైదరాబాద్ | 6-2 | హైదరాబాద్ |
| 7-2 | మడికొండ | 10-2 | కామారెడ్డి |
| 8-2 | సర్పవరపుపేట | 12-2 | నిజామాబాద్ |
| 11-2 | బాన్సువాడ | 13-2 | బోధన్ |

రక్తకన్నీరు నాగభూషణం సమర్పించు

అమ్మంపెట్టు, కొత్తగూడెం, ఆచంట, ఆవిరిగడ్డ మూలిపూడి, యాగ్గడ్డ, ఉప్పులవాడ, కేంద్రాలలో లేదీలకై నిరీక్షించండి.

నటవరం: శ్రీ నాగభూషణం, శ్రీమతి సీత అండ్ పార్టీ

ప్రదర్శనలు కావలసినవారు ఈక్రింది వారిని సంప్రదించండి.

మేనేజరు: రవి ఆర్ట్ థియేటర్స్, గోపాలపట్నం రోడ్, విజయవాడ-2

## ఆర్.టి.సి. యూనియన్ నాయకుల నిరశనదీక్ష

### ఉద్యోగుల కోర్కెలసాధనకై ఫిబ్రవరినెలలో జరపడానికి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 28

ఆర్. టి. సి. ఉద్యోగులు చాలా కాలంగా మేనేజిమెంటు దృష్టికి తెస్తూవున్న తమ కోర్కెలను అమలుజరపకపోవడం పట్ల నిరసనగా ఆర్. టి. సి. ప్రధాన కార్యాలయం ముందు రేపు ఉదయం కార్యాలయానికి వచ్చే యూనియన్ నాయకులు నిరాహారదీక్ష సాగించాలని ప్రదేశ్ రోడ్ రవాణా కార్పొరేషన్ ఉద్యోగుల యూనియన్ కార్యదర్శివర్గం నిర్ణయించింది.

కార్యదర్శివర్గం ఈ నెల 25వ తేదీ ఇక్కడ సమావేశమై కార్పొరేషన్ అధికారులు ఉద్యోగుల కోర్కెలపట్ల చూపుతున్న ఉపేక్షపై జరిగిన చర్చ జరిపింది. ఉద్యోగుల కోర్కెలలో ప్రధాన మయినవి:

(1) ఉద్యోగులను భాయిపరచడం (2) యూనిఫారాలు చెప్పుల సరఫరా, చెప్పులకై బహుమతి డబ్బు చెల్లింపు (3) కాజువల్ ఉద్యోగుల నియామక పద్ధతికి స్వస్తిచెప్పడం (4) కడుపుభత్యం హెచ్చింపు (5) బోనస్ చెల్లింపు (6) గత నవంబరు 27 వ తేదీన యూనియన్ సమర్పించిన మెమొరాండంలో కోరినట్లుగా వేతనం స్కేళ్ళను పునర్వ్యవస్థీకరించడం.

కార్పొరేషన్ ప్రధాన కార్యాలయముముందు యూనియన్ కార్యదర్శులు శ్రీ ఎ. రాజులు, శ్రీ టి. రామారావు నిరశనదీక్ష సాగించాలని కార్యదర్శివర్గం నిర్ణయించింది. ఆ దీక్షలో జాతీయ కార్మిక సంఘాల కార్యాలయం ముందు నాయకుల నిరశనదీక్షను ఏర్పాటుచేయవలసిందిగా యిన్టర్ యూనియన్ కౌన్సిల్ కోరింది. ఈ లోగా కార్పొరేషన్ అధికారులు ఈ వివాదాన్ని సమరసంగా పరిష్కరించకపోతే, నిరశనదీక్ష చేయవలసి దిగా ఉద్యోగులను కోరవలసి వస్తుందని కార్యదర్శివర్గం హెచ్చరించింది.

# విశాలాంధ్ర

## కేరళ గుణపాఠం

బియ్యం రేషన్ కోతను పునరుద్ధరించాలనే పోరాటంపై కేరళలోని అన్ని పార్టీలవారు జయప్రదంగా కేరళ బంద్‌ను నిర్వహించారు. స్కూళ్ళు, రవాణా, వర్తకా కార్యాలయాలు ముందుగానే మూసివేయబడ్డాయి. దుకాణాలన్నీ మూతబడ్డాయి. కేరళ రాష్ట్రమంతటా ఒక్కరోజుపాటు సకల పౌర కార్యక్రమాలు నిలిచిపోయాయి.

కేరళలో ఇంతటి అపూర్వమైన ప్రజాసమైక్యత ఈ సమస్యపై ఏర్పడటానికి కారణమేమిటి?

కేరళ అసలే తరుగురాష్ట్రం. ఇతర రాష్ట్రాలనుండి బియ్యం దిగుమతిచేతనే గాని అక్కడిప్రజల అవసరాలకిరవు ఈ బాధ్యతను నిర్వర్తించటంలో కేంద్ర ప్రభుత్వం మొదటినుండీ విఫలమౌతూవచ్చింది.

కేరళలోని ముఖ్య నగరాలలో 1964 సంవత్సరం నుండే అనధికార రేషనింగ్ ప్రారంభమైంది. క్రమంగా, రాష్ట్రమంతటికీ విస్తరింపచేయబడింది. కాని సరుకు చేతిలోలేనిదే ప్రభుత్వం, రేషనింగ్ బాధ్యతలను ఎలా అమలుజరపగలదు.

ఫలితంగా పేరుకు రేషనింగ్‌ఉన్నా ప్రజలకు తిండిమాత్రంలభించటంలేదు ఈ సంవత్సరం జనవరి 9 న కేరళలోతల ఒక్కరికిఇచ్చే మొత్తం 12 ఔన్సులలో బియ్యం కోటాను 6 ఔన్సుల నుండి 4 ఔన్సులకు ప్రభుత్వం తగ్గించింది మిగతా 6 ఔన్సులు గోధుమ కోటా ఇస్తూనే ఉన్నప్పటికీ, కేరళ ప్రజలకు గోధుమ తినే అలవాటు లేనందున 6 ఔన్సుల గోధుమలో సగటున 2 ఔన్సులను మాత్రమే ప్రజలు తీసుకోసాగారు.

జనవరి 9 నుండి కేరళ ప్రజలు ఆరాకలితో రోజులు గడుపుతున్నారనేది వాస్తవం. తమకు అవసరమైన బియ్యం కోటా లభించటంలేదు తమకు అక్కరలేని గోధుమ కోటాను వారు తీసుకో నిరాకరించారు.

ఇదంతా అనివార్యమా? దేశంలో ఇంతటి తీవ్రమైన బియ్యం కొరత ఉన్నదా? లేక ప్రభుత్వం అనుసరిస్తున్న అవకతవక ఆహార విధానాల దుష్పరిణామా యిదంతా.

కేరళ, మద్రాసు ఆంధ్ర, మైసూరు రాష్ట్రాలన్నీ ఒకే ఆహార మండలంగా లోగడ కొంతకాలం ప్రభుత్వం పరిగణించింది. ఈ రాష్ట్రాల మధ్య ధాన్యం రవాణాపై అన్ని నిషేధాలు రద్దుచేసింది. ఆనాడు జరిగిందేమిటి?

మిగులు రాష్ట్రమైన ఆంధ్రనుండి యథేచ్ఛగా ధాన్యం దక్షిణాదికి కేరళకు ప్రైవేటు వర్గాల ద్వారా రవాణా అయిందే కాని ప్రజలకు మాత్రం చౌకగా సరుకు లభించలేదు. అన్ని స్థాయిలలోనూ. కేరళలో సైతం ఐహిరంగ మార్కెట్టుకు పోటీగానూ ప్రత్యామ్నాయంగానూదొంగమార్కెటు వెలిసింది

దక్షిణ ఆహారమండల విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసి, ప్రతిరాష్ట్రమూ ఒక ఆహార మండలం అనే విధానాన్ని ప్రస్తుతం అనుసరిస్తున్నది. రాష్ట్రాలమధ్యరవాణా అంతా ప్రభుత్వ రంగంలోనే జరగాలనే నియమం ఉంది.

నియమం ఐతే ఉంది కాని ఇప్పటికీ రహస్య మార్గాలలోధాన్యం ప్రైవేటు వర్తకుల ద్వారా రవాణా అయిందే కాని ప్రజలకు అవుతూనే ఉంది ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకుగా హా. ధాన్యంవిల్వదారులు సరకును నిలుచేసి కృత్రిమంగా కరువును సృష్టిస్తున్నారు.

కనుక. మంత్రులూ పదవి ఉన్నా రద్దయినా ప్రభుత్వం దేశమంతటా బోకు ధాన్యవ్యాపారాన్ని నిర్వహించే బాధ్యతను తీసుకుంటేతప్ప ఈ కృత్రిమ ఆహార కొరత పరిష్కారం కాదు.

కేరళలో - బియ్యం కోటాను 4 ఔన్సుల నుండి 6 ఔన్సులకు పెంచుతూ ఆఖరు క్షణంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఐహిరంగ ఈ నిర్ణయంతో కేరళ బంద్ ఉద్యమాన్ని ఆపివేయ గలనని ప్రభుత్వం అశించి ఉండవచ్చు

గవర్నర్ జైన్ రిపబ్లిక్ దినోత్సవ సభలో మాటాడుతూ, ఏలాగూ కేరళ బంద్ జయప్రదమౌతుంది. గనుక, ఇక దానిని వ్యతిరేకించటం విరుపయోగమని గుర్తించి. కాంతి యుతంగా ప్రదర్శనలు జరపండి అని విజ్ఞప్తి చేశాడు. కాగా అదే జైన్, 27 న తేదీన, మరొక ప్రకటనలో 4 ఔన్సుల బియ్యం, 6 ఔన్సులకు పెరిగింది కనుక, హర్తాళ్ మానివేయండి అని అన్నారు

కాని అలా జరగలేదు. కేరళ ప్రజలు అపూర్వమైన సమైక్యతతో కేరళ బంద్‌ను జయప్రదం చేశారు ఇందుకుగాను యావత్ కేరళ ప్రజానీకాని అభినందించవలసి ఉంది.

జనవరి 9 కి పూర్వపు బియ్యం కోటాను 6 నగా 6 ఔన్సులను ఇవ్వాలనేది కేరళ ప్రజల తక్షణ కోర్కెనిజానికి కేంద్ర ప్రభుత్వ ఆహార విధానాలలో సమూలమైన మార్పు వచ్చినట్లయితే. మొత్తం 12 ఔన్సుల రేషన్‌ను బియ్యం రూపంలోనే ఇవ్వవచ్చు కేరళ ప్రజలకు అవసరంలేని గోధుమను బలవంతంగా వారికి అంటకట్టనక్కరలేదు.

జాతీయ సమస్యలను పార్టీ ప్రతిష్ఠా సమస్యలుగా ఆలోచించే సంకుచిత మన స్వభావం కాంగ్రెసు నాయకత్వంలో కొనసాగినంత వరకూ ఆహార సమస్యను ప్రభుత్వం పరిష్కరించలేదు.

కేరళలోని ఆహార కొరతను పరిష్కరించాలనే చిత్తశుద్ధే గనుక ప్రభుత్వానిలుంటే. ఇది చేయవలసిన పని. వెంటనే, దేశమంతటా, బోకు ధాన్య వ్యాపార నిర్వహణ బాధ్యతను స్వీకరించటం. కాని అందుకు పూనుకోక అదనంగా బియ్యాన్ని దిగుమతి చేసుకోవాలనే ఆలోచనలు కేంద్రంలో సాగుతున్నాయి.

నేడు దేశంలో ఏర్పడిన కరువు మానవ నిర్మితం. సంపన్న విధానమంతా ప్రైవేటు వర్తకుల చేతులలో ఉండటం వలన ఏర్పడ కృత్రిమ కరువు ఈ వాస్తవాన్ని మాత్ర నిరాకరిస్తూ దిగుమతులంతై అరాటపడి ప్రయోజనం లేదు.

కాంగ్రెసునాయకత్వం, కేంద్రప్రభుత్వం ఇలాచేయటానికి కారణంసమస్య స్వరూపం వారికి తెలియకకాదు. తమ వర్గ బంధువులైన ధాన్యం విల్వదారుల గుత్త వర్గాల ప్రైవేటువర్తకుల స్వార ప్రయోజనాలనుఅనుసరించి పెట్టడానికి వారు సిద్ధపడక పోవటమే ఇందుకు కారణం

దేశ ప్రజల అవసరాలకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు గల తీవ్ర వైరుధ్యానికి కేరళ దుస్థితి ప్రత్యక్ష ఉదాహరణ. ప్రజలను సంతృప్తి పరచటమాత్రై కాంగ్రెసు నాయకులు చేసే ప్రకటనలకు తిరా ఆదరణలో ఆ ప్రకటనలను అమలు జరపనిరాకరించే వర్గ స్వార్థానికి ఇది ఘర్షణ.

ప్రధాని పదవి స్వీకరించిన వెన్వెంటనేచేసిన రేడియో ప్రసంగంలో శ్రీమతి ఇందిరాగాంధీ, 'ఉద్దేశాలను, ఆచరణకు అనేక రంగాలలో అందోళనకరమైన అంతరం ఉంటూ వచ్చిందని' చెయ్యజేశారు. కాగా ఈఅంతరం ఎందుకు ఏర్పడుతున్నదో మాత్రం ఆమె చెప్పలేదు. బహుశా చెప్పదలచుకోలేదేమో. ఆ వాస్తవాన్ని ఆమె గుర్తించ నిరాకరిస్తున్నది.

నేడు దేశంలో ఏర్పడిన కరువు మానవ నిర్మితం. సంపన్న విధానమంతా ప్రైవేటు వర్తకుల చేతులలో ఉండటం వలన ఏర్పడ కృత్రిమ కరువు ఈ వాస్తవాన్ని మాత్ర నిరాకరిస్తూ దిగుమతులంతై అరాటపడి ప్రయోజనం లేదు.

కాంగ్రెసునాయకత్వం, కేంద్రప్రభుత్వం ఇలాచేయటానికి కారణంసమస్య స్వరూపం వారికి తెలియకకాదు. తమ వర్గ బంధువులైన ధాన్యం విల్వదారుల గుత్త వర్గాల ప్రైవేటువర్తకుల స్వార ప్రయోజనాలనుఅనుసరించి పెట్టడానికి వారు సిద్ధపడక పోవటమే ఇందుకు కారణం.

దేశ ప్రజల అవసరాలకు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు గల తీవ్ర వైరుధ్యానికి కేరళ దుస్థితి ప్రత్యక్ష ఉదాహరణ. ప్రజలను సంతృప్తి పరచటమాత్రై కాంగ్రెసు నాయకులు చేసే ప్రకటనలకు తిరా ఆదరణలో ఆ ప్రకటనలను అమలు జరపనిరాకరించే వర్గ స్వార్థానికి ఇది ఘర్షణ.

ప్రధాని పదవి స్వీకరించిన వెన్వెంటనేచేసిన రేడియో ప్రసంగంలో శ్రీమతి ఇందిరాగాంధీ, 'ఉద్దేశాలను, ఆచరణకు అనేక రంగాలలో అందోళనకరమైన అంతరం ఉంటూ వచ్చిందని' చెయ్యజేశారు. కాగా ఈఅంతరం ఎందుకు ఏర్పడుతున్నదో మాత్రం ఆమె చెప్పలేదు. బహుశా చెప్పదలచుకోలేదేమో. ఆ వాస్తవాన్ని ఆమె గుర్తించ నిరాకరిస్తున్నది.

గుత్తవర్గాలకు ధాన్యం విల్వదారులకు లాంగుబాటు చూపు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే, ఈ అఘాతానికి కారణం. ఆ విధానాలు మారనిదే ఈ అఘాతం పూడదు. ఆ విధానాలు మారటానికి యూపత్ ప్రజానీకంయొక్క ఐక్య కార్యాచరణే ఏకైక మార్గం.

అందుకు కేరళబంద్ ఒక చిహ్నం.

1964 లో మహారాష్ట్ర, సుబ్రాత్ ఉత్తర ప్రదేశ్ తదితర రాష్ట్రాలలోనూ. 1965 లో బీహార్ లోనూ. సర్వవ్యాపిత హర్తాళ్ళు జరిగి బంద్ కార్యక్రమం జయప్రదమైనప్పుడు, ఆ ఆందోళనను నిమ్నించి వ్యతిరేకించిన కాంగ్రెసు వర్గాలే, ఈనాడు కేరళలోఅదేకార్యక్రమంలో పాల్గొనక తప్పనిసితి ఏర్పడింది.

నానాటి తీవ్రమౌతున్న అంతరంగిక పరిస్థితికిది తార్కాణం. ముందు చూపుతో ప్రజా కార్యాచరణకు బంద్ అను ఒక నూతనరూపం కల్పించిన, కార్మికవర్గ నాయకత్వానికి, కమ్యూనిస్టు పార్టీ చొరవకు ఇది ఒక విజయం ఈ వాస్తవాన్ని కాంగ్రెసువాదులు సెతం పెకి అంగీకరించకపోయినా, వారి మనస్సులలోనైనా గుర్తించకపోరు.

# బెన్ బెర్కా అదృశ్యం తెరవెనుకగాథ

## ఫ్రెంచి, మొరాకో ప్రభుత్వ పోలీసు అధికారుల కుట్ర

స్వదేశ నుండి బహిష్కృతుడై, పారిస్‌లో తలదాచుకుంటూ పుండగా అదృశ్యమైపోయి, ఆ తదుపరి హత్యచేయబడినట్లు తేలిన, మొరాకో అరివాద పక్ష నాయకుడు బెన్‌బెర్కా అపహరణ ఉదంతం ఫ్రెంచి మొరాకో సంబంధాలలో పెద్ద సమస్య స్థితిని తెచ్చిపెట్టింది.

కీర్తిశేషుడైన బెర్కా బంధువుల హామాలో జరిగిన అంత్యక్రియ సందర్భంగా సన్నాహక సంఘ అధ్యక్షుడుగూడా, అందుకన్నట్లుగానూ యీ రహస్యమయ అదృశ్యోదంతం దేశదేశాల్లో చర్చాంశమైంది. పలువురు దర్యాప్తుచేయాలంటూన్నారు.

ఈ కేసు తదర్యంగా, యిటీవలనే ఫ్రెంచి ప్రభుత్వం మొరాకో హోంమంత్రిపై అరెస్టు వారంటు జారీచేసింది. అతడు ఫ్రెంచి ప్రభుత్వానికి స్వాధీనం అవలేదు. ఈ అపహరణాధారలో ప్రత్యక్ష సంబంధమున్నట్లు నిర్ధారణగా తేలిన ఫిగాన్ అనే ఇందిపోటు అత్మహత్య (హత్యేనావచ్చునని అనుమానంకూడా పలువర్గాలు వ్యక్తం చేస్తున్నారు) చేసుకున్నాడు.

తుదుపటికి "దేశ ప్రయోజనంకోసం జరిగిన" యీ మొత్తం సంఘటనలో తన రహస్య పోలీసులాలనాడా చిక్కుకున్నదనే యథార్థాన్ని ఫ్రెంచి ప్రభుత్వం తిరస్కరించలేని దుస్థితి ఏర్పడింది.

### మొరాకో సోషలిస్టు నాయకుడు

సుప్రసిద్ధ బెర్కా మొరాకో సోషలిస్టుపార్టీ నాయకుడు. వయస్సు 45 సంవత్సరాలు. మొరాకో రాజు రెండవ హసన్ హత్యా ప్రయత్నం జరుగనప్పుడు ఆరోపణ జరిగింది. దేశ బహిష్కృతుడై కొంతకాలంగా ఫ్రాన్స్‌రాజధానిలో తలదాచుకుంటూన్నారు. ఆయన అరివాద భావాలూ, హసన్ అంత్యక్రియ సంబంధాల వరకూ ఆయనకున్న పాత్ర ఫ్రెంచి ప్రభుత్వానికి తెలియనిదేమీకాదు

కొద్ది మాసాల కిందటే రాజు హసన్ ఆయనకు క్షమాదానం గావించి, తిరిగి స్వదేశం వచ్చివేయవలసిందిగా కోరినట్లు ఒక వదంతి వ్యాపించింది. ఈ రాజును నమ్మరాదనే వచ్చి మిత్రవాసవర్గాలూ, హోంమంత్రి మొహమ్మద్ బౌసిరీ తీవ్ర గట్టిగా ప్రకటించినట్లూ కన్పిస్తున్నాయి.

### అపహరణ

1965 అక్టోబర్ 29 నాటి మధ్యాహ్నం వేళ పారిస్‌నగరం మధ్యలో జనసమ్మర్దం కాస్తవుండే సెయింట్ జర్మేన్ వీధిలో ఒంటరిగా నడిచి వెళ్తుండగా ఫ్రెంచి పోలీసు దుస్తుల్లో వచ్చిన యిద్దరు వ్యక్తులు బెర్కాను పోలీసు కేంద్ర కార్యాలయానికి రమ్మని పిలిచారనిచెబుతూ ఒక కారులో ఎక్కించుకొని తీసుకువెళ్ళిపోయారు.

ఆ తదుపరి కొన్ని గంటలసేపు తన కుటుంబీకుల కోసం ఎదురుచూచిన బెర్కాతరి పారిస్ పోలీసులకు ఫిర్యాదుచేసింది. బెర్కా ప్రత్యర్థులే అతణ్ణి ఎత్తుకుపోయివుంటారనే పుకారు పారిస్ అంతటా వ్యాపించింది.

పోలీసులకు ప్రారంభించిన దర్యాప్తులో ఫ్రెంచి ప్రభుత్వాన్ని యిదమిత్థమని ఒక ప్రశ్నార్థకం వెల్లడిస్తోంది. బెర్కాను తీసుకొనివెళ్ళిన యిద్దరూ లూ సూపాన్, రోజర్ పెటాటి అనే ఫ్రెంచి గూఢచారులకు చెందిన ఆఫీసర్లేనని తేలింది.

జస్టీ విమానాశ్రయానికి చెందిన ఉన్నతాధికారి ఆంథోనీ లోపెజ్ అనే అతను పై వారిద్దరికీ సహాయపడుతూ నడిచేసరుట్లు తేలింది. అతడు మొరాకో హోంమంత్రి బౌసిరీకు మిత్రుడుగూడా నని పోలీసులు నిర్ధారణచేశారు.

ఆ ముగురూ బెర్కాను పారిస్‌నగర వదినరాల్లో వున్న లోపెజ్ భవనానికి తీసుకువెళ్ళినట్లు పోలీసులు చెబుతున్నారు. బౌసిరీ అన్నయ్య అక్కడే వున్నట్లు, అతడే బెర్కాను హింసించి, చివరకు కత్తితో పొడిచి చంపివేసినట్లు ఫిగాన్ అనే గబదొంగ కథనం. ఫిగాన్ ఆ తదుపరి ఆత్మహత్య చేసుకున్నట్లు వార్తలు వచ్చింది.

బెర్కా శవం పోలీసులకు చిక్కలేదు.

"అంతా ఫ్రెంచి వ్యవహారమే"

బెన్ బెర్కా అపహరణ, అతడి హత్య అంతా ఫ్రెంచివారికి సంబంధించిన వ్యవహారమేనని, తమ దేశానికి అందులో ఏ లాభంలేదని పారిస్‌లోని మొరాకో రాయబారి ఆ తదుపరి ఒక ప్రకటన చేశారు.

ఈ హత్యోదంతంతో తనకు సంబంధంవున్నట్లు వచ్చిన ఆరోపణల గురించి మొరాకోలో అయితే న్యాయస్థానముంది. అంతర్జాతీయ ప్రాతిపదికపై మాత్రమే తాను సంతోషిస్తే యావ్యగల నని బౌసిరీ ఒక ప్రకటన చేశారు.

బెర్కా అపహరణకు తోడ్పడ్డట్లు చెప్పబడుతున్న లోపెజ్ (ఇతడు విమానాశ్రయం ఉద్యోగి ఫ్రెంచి గూఢచారిగాలకోసూడా సంబంధంగల వ్యక్తి) గత ఏప్రిల్‌మాసంలో మొరాకో గూఢచారిగాలు బెర్కా అపహరణకు ప్రయత్నిస్తున్నట్లు, ఫ్రెంచి గూఢచారిగాలు ఉన్నతాధికారులకు సమాచారం అందజేసినట్లు మరో కథనం వుంది. అపహరణ ఉదంతము జరిగిన వెనువెంటనేగూడా అతడు పైచానికి తెలియజేసినప్పటికీ ఎలాంటి తక్షణ దర్యాప్తు తీసుకోబడలేదనగూడా అంటారు.

### మరికొన్ని అంశాలు

పై సంఘటన జరిగిన ఐదు రోజులకు, అంటే నవంబరు 5 వ తేదీన బౌసిరీ ఫ్రెంచి హోంమంత్రి పారిస్‌లోని తన భవనంలో విందుకు పిలిచారు. చివరి క్షణంలో యీ విందు రద్దు అయింది. అయితే ఫ్రెంచి హోంశాఖకు చెందిన ఐదుగురు ఉన్నతోద్యోగులు మాత్రం ఆరోజు బౌసిరీ ఇంటికి వెళ్ళారు.

ఇంతలోనే ఫ్రెంచి అధ్యక్షుని ఎన్నిక దుమారం చెలరేగడంతో బెర్కా ఉదంతం కాస్త నద్దుమణిగింది.

### ఫిగాన్ పత్రికాగోష్ఠి

జనవరి 16 న గబదొంగ ఫిగాన్ పారిస్‌లో పత్రికలవారితో ఒక గోష్ఠి జరిపాడు.

లోపెజ్‌భవనంలో బౌసిరీ స్వయంగా బెర్కాను కత్తితో పొడిచి చంపడం తాను కళ్ళారా చూచానని అతడు చెప్పాడు. పెద్ద పదవుల్లోవున్న మరికొందరు ఫ్రెంచి అధికారులను గూడా యీ వ్యవహారంతో సంబంధం వుందని చెప్పాడు

ఫిగాన్ తమ చేతికి చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న గబదొంగ అని ఫ్రెంచి పోలీసులు అన్నారు. మరుసటిరోజు పారిస్‌నుండి వెలువడే ఒక సాయంపత్రికలో ఫిగాన్ ఫోటో ప్రచురించింది. పారిస్ పోలీసు కేంద్ర కార్యాలయంముందు పోలీసు జవానుల ఎదుట తీసిందే ఆ ఫొటోగ్రాఫని ప్రకటించింది.

అక్టోబరు 29 నాటి అపహరణోదంతంలో ఫిగాన్ ప్రాముఖ్యమైన ముగ్గురు గూఢచారి శాఖ ఉద్యోగుల్ని అరెస్టు చేశాడు.

వీరిలో ఒకరైన సోదాన్ ఫ్రెంచి హోంశాఖ కార్యాలయంనుండి పెరిస్‌కు వచ్చిన అదేరోజు మేరకే తాను బెర్కాను ఎత్తుకువెళ్ళే కార్యక్రమంలో పాల్గొన్నట్లు వాంగ్మూలం యిచ్చాడు. పెరిస్‌కు మీద అ ఆరోపణ యిచ్చిన కంతర్వచనిబద్ధ అ వ్యక్తి పలానాఅనివార్యాలకాలేదని పోలీసులంటున్నారు.

జనవరి 18 న నగర పోలీసులకు ఫిగాన్ అరెస్టు తెలిపింది. మరకటిసారులతోవెళ్ళి ఆయింటిని చుట్టవేశారు. ఎంత వేచినకీ ఫిగాన్ బయటకు రాలేదు. తలుపులు బద్దలుకొట్టి ఆ యింటిలోకి చొచ్చి వెతికారు. వాళ్ళకు ఫిగాన్ శవం మాత్రం దొరికింది. ఆత్మహత్య అని నిర్ధారణ చేశారు.

పశ్చిమ ప్రదేశ్ లేఖ

# బిర్లాతో మిలాఖత్ : కార్మికులకు ద్రోహం

## ఐ. ఎన్. టి. యు. సి. నాయకుల పాత్ర

భారత ప్రభుత్వం దేశీయ సూత్రాన్ని దోసముపట్టంలో చేర్చినప్పటికీ బిర్లాంకితృప్తి కలిగిస్తలేదు.

మధ్యప్రదేశ్‌లోని బిర్లా కంపెనీలో. బిర్లా బాదేపాస్, ఐ. ఎన్. టి. యు. సి. నాయకులతో కుట్రజరిపి, కార్మికులకు బోనసు యివ్వడంలో పెద్ద మోసం చేశారు.

కొంతమంది ఐ. ఎన్. టి. యు. సి. నాయకులకు లంచాలయిచ్చి, కార్మికుల తరపున పట్టుబట్టి అమోఘంగపెన్న మరుతులకంటే నష్టకరంగా బోనసు ఒప్పందాన్ని వారు వంత కాలు పెట్టేందుకు.

ఇందుకుగాను ఆ బిర్లా కంపెనీ సంపాదించిన పెద్దపెద్ద లాభాలనుండి అనేక లక్షలు తగ్గించి దొంగ అకౌంటును తయారు చేయడంలో బిర్లా కంపెనికి చెందిన భాగస్వాములు ఎంతో కృషి చేశారు.

బోనసుపట్టం షెడ్యూలు-2 ప్రకారం చూస్తే తమకిచ్చిన మొత్తం లాభాలలో బిర్లా బాదేపాస్లు రు. 58,50,000 మొత్తాన్ని పూర్తిగా వదలి వేశారు. పై మొత్తాన్ని కంపెనీకి సంబంధించిన ఏదో ఒక రిజర్వు నిధిలో కలిపి, బాలన్స్‌షీట్లలో చూపించివుండవలసింది.

1964-65 సంవత్సరంలో షెడ్యూలు రెండు ప్రకారం ఎ. బి. టి. యు. సి. చూపించిన మొత్తం లాభం రు. 2,63,87,773 కాని బిర్లా కంపెనీ భాగస్వాములు దాన్ని రు. 1,74,28,317 గా చూపించారు.

లభ్యమైనఅదనపు నిలవలు రు31,50,194 పు.టాయనీ, రు 54,90,117 శేషాలుంచుటకు నిల్వైన అదనపు నిలవలని యూనియన్ లెక్కలు తెలియజేశాయి. కాని బిర్లా కంపెనీ లెక్కలు లభ్యమైన అదనపు నిల్వలు రు.8.20 లక్షలు అనీ, తేలాయించుటకు వీలైన అదనపు నిల్వలు రు. 4.92 లక్షలనీ తెలియజేశాయి.

జె. సి. మిల్స్ బిర్లా యాజమాన్యం తయారుచేసిన దొంగలెక్కల ప్రకారం ఆ సంవత్సరానికి సంవత్సర జీతంపైన 4.8 శాతం మాత్రమే బోనసు కార్మికులకు అవుతుంది. కాని నిజమైన లెక్కల ప్రకారం దత్తులప్రకారం 20 శాతం బోనసు కార్మికులకు యివ్వవలసివుంది.

దీనికితోడు ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు పెద్ద విజయం సాధించామని చెప్పుకుంటూ, ఒప్పందంపై సంతకం పెట్టడంవల్ల 4.8 శాతంఅంటే 1½ మాసాల మూలవేతనం మాత్రమే బోనసుగా వస్తుంది.

బిర్లాలతో ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు చేసుకొన్న ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ, నవంబరు 29 న జె. సి. మిల్లు కార్మికులు నిరసన సమ్మె చేశారు.

దారితో మాత్రమే కథ సుఖాంతమైపోలేదు.

తిరిగి యజమానులకు అనుకూలమైన పద్ధతుల్లోనే మిగ్రమ బాలెన్స్ షీట్లను, ప్రత్యేక బాలెన్స్ షీట్లను కంపెనీ అకౌంటెంట్లు తయారు చేశారు. ఈ బిత్తలు కూడా కార్మికులదోపిడీకు నష్టపోయారు. జాతీ పరిశ్రమలలోను, రసాయనిక పరిశ్రమలలోను కూడా బిర్లాలు మేనేజింగ్ యజమానులుగా పనిచేస్తున్నారు. ఆ విధంగా బిర్లాల సామ్రాజ్యం విస్తరించిపోతూంది.

మధ్య ప్రదేశ్‌లోని కొన్ని బిర్లా కంపెనీలలో తయారు చేసిన మిశ్రమ బాలెన్స్‌షీట్లు ప్రత్యేక బాలెన్స్‌షీట్లు పరిశీలనగా కార్మికుల బోనసు నిమయ-బోనస్ చెల్లింపుపై తక్కువ పడ్డారో తెలియజేస్తున్నాయి. క్రింది పట్టికలో ఎవరూ తెలుసుకోవచ్చు.

### 1964-65 సంవత్సరానికి మొత్తం లాభాలు

| | అనుబంధ పద్దుల ప్రకారం లాభం | ఒరిజినల్ |
|---|---|---|
| 1. సిమ్కో (గ్వాలియర్) | | |
| మొత్తం లాభాలు | 1,17,81,071 | 54,75,378 |
| లభ్యమైన అదనపు నిల్వలు | 52,32 643 | 10,27,500 |
| శేషాలుంచుటకు వీలైన అదనపు నిల్వలు | 24,03,445 | 8,15,000 |
| 2. జె. సి. మిల్స్, గ్వాలియర్ | | |
| మొత్తం లాభాలు | 3,84 13,494 | 1,75,39,679 |
| లభ్యమైన అదనపు నిల్వలు | 83,05,482 | 54,90,197 |
| శేషాలుంచుటకు వీలైన అదనపు నిల్వలు | 43,00,492 | 34,82,640 |

బిర్లాలు, ఐ. యన్. టి. యు. సి. నాయకులు చేసిన మోసాన్ని బిర్లా కంపెనీల కార్మికులు తీవ్రంగా వ్యతిరేకించారు.

గ్వాలియర్‌లోని రేయాన్ సిల్క్ మిల్స్ (గ్రాసిమ్)లో కార్మికులు గత రెండు సంవత్సరాలుగా బకాయిపడ్డ నాలుగేళ్ల జీతం బోనసుగా తీసుకుంటున్నారు. కార్మికుల ప్రోత్సాహంతో సంస్థ అయిన ఐ. ఎన్. టి. యు. సి. గతంలో తమకు యిస్తున్న బోనసును తగ్గించే విధంగా మిల్లు మేనేజిమెంటుతో ఎట్టి ఒప్పందం చేసుకోవడం కార్మికులు ముందుగానే హెచ్చరించారు.

కాని ఐ. ఎన్. టి. యు. సి. నాయకులు కార్మికుల హెచ్చరికను కాదనివేస్తూనుండా, కరువు భత్యంతో సంబంధంలేకుండా 130 రోజుల వేతనం బోనసుగా ఇవ్వాలనిమాత్రం ఒప్పందంపై సంతకం పెట్టారు. పరిశ్రమలో కార్మికులకు పెన్షనిస్తాలు నష్టంవస్తున్నదని తిప్పివేయబడింది.

ఇదేగాక గుర్తించకుండా, తమయా తమయాయి లేకుండా వివాదాలు విస్తరించేకాక. కాదు చెప్పిందే నిజమైనదనటం ఇనక్తి వ్యాఖ్యాతల అంచేకాకి చిహ్నం.

కర్మాగారాలపై శక్తి ఉంటేనపుడు, నలకవలసిన కాంతి నవనాడాకాదు. అలా నలకినందుకే దేశ ప్రయోజనాలపట్ల ఆసక్తి లేదని, ప్రజల భాగస్వామ్యం ప్రజలపై విధించి పాకిస్తాన్ దురాక్రమణను ఆంగ్లో అమెరికన్ కుట్రలను ఎదిరించిన తీరు. ఈ గాత యావత్తూ ఇనక్తి వ్యాఖ్యాత దృష్టిలో బహుగా ప్రయోజనకరమైనదని, 'ప్రయోజనకరమని' తొలగిపోవటం' అను రెండు నవరాలు మిగతా మరొక వాస్తవ రాజకీయ పరిజ్ఞానంలేని వారికంతకంటే ఏమి తెలుస్తుంది?

కనుక ఇరవై నెలల్రికిరం తెనాలి నవర్సులో వారి పార్టీ చేసిన తీర్మానం ముందు చూపుకు కాకాణం కాదు. తమ పరిధిని విస్తారక ప్రభావంలో, యథార్థాలు ఆలోచన దోరణి. విస్తృతమైన దోరణిలో పనిచేయలాని పార్టీని పిలుపు మైకం.

అప్పుడు కొంతవరకైనా అనుకూలతకు వచ్చినట్లున్నది. ముందే. కాని అలా వచ్చినట్లు ఇనక్తి వ్యాఖ్యాతకు బహుగా ఇష్టం లేదేమో?

ఇప్పటి ఎన్నికల ఎమర్జెన్సీ ఆపివేయటానికి ఎన్నికల్లో ఎమర్జెన్సీ ఎత్త

# మాచవరం ఛానల్ తూమును పెంచాలి

## బాపట్ల తాలూకా రైతు సదస్సు విజ్ఞప్తి

బాపట్ల, జనవరి 26

పెరిగిన ఆయకటుకు వీలుగా ప్రభుత్వం మాచవరం ఛానల్ తూమును పెద్దది చేయాలని కోరుతూ బాపట్ల తాలూకా రైతుసంఘ సదస్సు తీర్మానించింది.

బాపట్ల తాలూకా రైతు సదస్సు జనవరి 20 వ తేదీన కంకటపాలెంలో తాలూకా రైతు సంఘ నాయకుడు శ్రీ అవిన వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన జరిగినది. తాలూకాలో వివిధ గ్రామాలనుండివచ్చిన కార్యకర్తలు మరుగు, జిరిగేషన్, ఎరువులు సొసైటీల అక్రమాలను గురించి వివరించారు. మెట్టప్రాంతాలనుండి వచ్చినవారు ఆనట ఆహార పరిస్థితి. వరి గ్రాసం ఇబ్బందికోసాలు పీడితమనస్య వారిని ఏ విధంగా ఇబ్బందిపెడుతున్నదో వాటాయకూ పుంటే ఇతర రెవిన్యూ నిర్బంధాలు. తాలూకా రైతు నాయకులు శ్రీ మెట్ల వెంకట సుబ్బారావు సభను ప్రారంభిస్తూ, మొత్తము తాలూకాలో యీనాడు రైతాంగాన్ని యెదుర్కొంటున్న పరిస్థితిని, వాటి పరిష్కారానికి రైతుసంఘముయొక్క కార్యక్రమను వివరిస్తూ సత్యత్వము చేస్తుంది గ్రామసభలూ నిర్మాణం పెంచి బలపర్చాలని.

తదుపరి తీర్మానము ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవముగా ఆమోదించబడినవి.

1. మాచవరం ఛానల్ నిర్మాణము జరిగి నప్పుడు యీ కాలవక్రింది ఆయకట్టు 2700 ఎకరాలు మాత్రమేకావి. యీనాడు దీనిక్రింది పొలు 6 వేల ఎకరాలు. కాని కొలువగావు. తూమువల్ల ఏమీ పెంచలేదు. దీనివలన ప్రతి సంవత్సరము ఆలస్యముగా నాట్లువేయడము, పరదలువచ్చి నష్టపోవడము మామూలైనవి. యీ పరిస్థితులు దీక్ష అందక పూర్తిగా నష్టపోవడము జరిగింది. కావున యీ తూమువల్ల తూమును పెద్దది చేయించడంలేదని యీ మహాసభ కోరుచున్నది.

2. కంకటపాలెం, పుప్పుపోడువారి పాలెం బావల్ మొత్తముగా కరువు ఏరియాను ప్రకటించవలసున్నది. ఈ ఏరియా రైతాంగము కరువుపడినారు. కావున వెంటనే యీ తాలూకాకు అవుసరమైన డబ్బు కాంక్షనుచేసి పని ప్రారంభించవలసినదిగా కోరుచున్నాము.

3. బాపట్ల తాలూకాలో తుంగర్లపు, పక్కపాగుపల్ల, మడపాకీ కాలువ పరదలవల్ల యీ తాలూకా హెచ్చుభాగం నష్టపోవడం జరుగుచున్నది. రైతు సంఘం కృషి వలనంగా కేంద్ర ప్రభుత్వం దీని పరిశీలన మాత్రా కమిటీని వేయడము, ఆ కమిటీ తాలూకాలో పరిస్థితులు పరిశీలన చేసి ఒక రిపోర్టును గవర్నమెంటుకు అందించడమూ జరిగింది. కావున యీపరిస్థితిని గవర్నమెంటు వెంటనే అంగీకరించి డబ్బు కాంక్షను చేసి పనిని ప్రారంభించి కోరుచున్నాము.

4. పై, చిలకలూరిపేట పెదనందిపాడులోపున మేజరోడ్డుగా మార్చుకోరుచున్నాము.

5. పేదకుళ్ళవల్లి వర్షాధారోడ్డు 10 గ్రామాలనుండి వోస్తున్నది. ఈ ఏరియాకు ఇది ముఖ్యమైనరోడ్డు. అందువలనే ఎండా కాలములో యీ రూటులో బస్సులు నడుపుచున్నారు. కావున దీని పి.డి.పి. వెంటనే పూర్తిచేయవలయునని కోరడమైనది.

6. ఇంకోలు, కడవకుదురు రోడ్డులో కృష్ణకాలువపైవున్న బ్రిడ్జి 1953 నుండి బాలా యిబ్బందిగా యున్నది. దీనివల్ల యీప్రాంత రైతులు చాలామంది నలిగినవి. కావున దీనిని వెంటనే దాగుచేయించవలయునని కోరడమైనది.

7. అప్పాపురం పాలెం కరిపర్రు ఏరియా తోను, తాలూకాలో ఇతరచోట్ల బుకాపు పాగు చేసినవారిపై 20 రెట్లదాకా పన్నులు విధించడం జరిగింది. దీనిని వెంటనే రద్దుచేసి ఇంకా పాగుకు ప్రోత్సహించ కోరడమైనది.

8. మెట్టప్రాంతాలలో యీ సంవత్సరం అనావృష్టివలన ఆహార సమస్య సమస్యగా ఇబ్బందులతోపాటు పనుప్పుంటుంది. పశువులను త్రాగడానికి నీటిమాత్రా చాలా కష్టపడుతున్నది. కొన్ని గ్రామాలకు 5 మైళ్ళు పోతేనే నీరు లభ్యమగుచున్నది. కావున యీలాంటి గ్రామాలకు గవర్నమెంటు అప్పుతో లారీద్వారానీరు సప్లయి చేయవలసినదిగా కోరడమైనది.

9. తాలూకాలో చినగంజాముండి పిల్లవాగిపాలెం, దండోలు గ్రామాలవరకువున్న సుమారు 40 గ్రామాలు కరువు ప్రాంతాలుగా వున్నవి. ఈ ప్రాంతపు రైతాంగము బుంగపోతపై తిరిగిస్తారు. వీరికి సంవత్సర పొడవునా ఆహారానికి అవసరము. వీరికి స్పెషల్ కోటా ఏర్పాటుచేసి కాలువ యిచ్చి ఆ కాలువపై త్రివిధ పైరులకు ఎకరానికి 4 పంటలు పండుగాయలకు ఎకరానికి 6 పంటలు వసూలు చేయవలయును. యీ వసూలుమీద ఆక మాఫీసీగూడా చూడవలయునని కోరడమైనది.

తర్వాత యీ క్రింది వారితో తాలూకా కార్యవర్గమును ఎన్నుకోవడమైనది.

అధ్యక్షులు: శ్రీయుతులు రామనూరి లక్ష్మీనారాయణ, పూర్వాధ్యక్షులు: అవిన వెంకటేశ్వర్లు, వారిలేని సుబ్బారావు. కార్యదర్శి: నల్లమోతు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు: పేడిబోయిన చిన్నా రెడ్డి, సుబ్బరాజు జనవయ్య, పట్టుబడు: పొట్ల వెంకట సుబ్బారావు. ఆఫీసు సీరయ్య, మాదలపీతారామయ్య, యిర్రగానయ్య, దూళిపాళ్ళ భగవదీశ్వరరావు, చిదుకోట సత్యము, ముప్పలనేని శివయ్య, కిరయ్య, ముదిగొండ అంకినీడు మరొకఇద్దరిని కో ఆప్ట చేసుకోవడమునకు అధికారం యిచ్చారు.

## దక్షిణ నెల్లూరుజిల్లా యువజన సంఘ ఆఫీసు

నెల్లూరు, జనవరి 26

దక్షిణ నెల్లూరు జిల్లా యువజన సంఘ ఆఫీసు నెల్లూరులోని కావలిలో వున్నది. పూర్తి అడ్రసు ఇది.

"నెల్లూరు జిల్లా యువజన సంఘ ఆఫీసు 61/ సి, కావలిలో నెల్లూరు-1"

## చింతలపాలెం కమిటీ రాక; విషయ సేకరణ

ఏలూరు, జనవరి 25

ఆంధ్రదేశీ కౌలుదార అంచనాల కమిటీ సభ్యులుగోదావరిజిల్లాలో జనవరి 21,22 తేదీల్లో పర్యటన జరిపింది. జనవరి 21 న చింతలపూడి సంఘాయితీ సందర్శించింది. సమితి కార్యాలయంలో సంఘాయితీ అధ్యక్షుల సంఘాయితీరాజ్ ఉద్యోగుల సమావేశం జరిగింది.

సంఘాయితీలో వ్యవసాయ పరిస్థితి దానికి అవసరమైన సూచనలు, విధి నిర్వహణలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. కొంతమంది సర్పంచులు కొన్ని సూచనలను తెలియపరుస్తూ సమితి పరియాలో కొన్ని ప్రాంతాల్లో పైనల్ ఇరిగేషన్ పథకంగా జరగలేదని తెలియచేశారు.

ముఖ్యంగా పట్టాయిగూడెం ప్రాంతంలో జరిగిన మైనర్ ఇరిగేషన్ పనులను పరిశీలించవలసినదిగా కోరారు. అంచనాల కమిటీ సభ్యులు ఆ ప్రాంతంలోని మైనర్ ఇరిగేషన్ చెరువులను పరిశీలించారు. 22 తేదీన పెదపాడు సంఘాయితీ సమితి దర్శించారు. పాంద్ర వ్యవసాయ సహకార అమలు జరుగుతున్న ఈ సమితి ప్రాంతంలో ఈనమకంచరలలించిన ప్రయోజనాలు పొందిన పరిశీలించి, పథకం జయప్రదం కావడానికి సూచనలు వేకరించారు.

జనవరి 23 న కమిటీ సభ్యులు శ్రీయుతులు రామగోపాల్ రెడ్డి, లక్ష్మీకాంతరావు, గోవిందరావు, రామచంద్రారెడ్డి, రంగారెడ్డి శ్రీమతి ఎస్. ఎస్. దేవి, జనసమందలి సభ్యులు శ్రీమతి కమల పురి, సి. హెచ్. లక్ష్మయ్య ఇంకా మరికొందరు సభ్యులతోపాటు ఈ అంచనాల కమిటి తూర్పు గోదావరిజిల్లా పర్యటనకు బయలుదేరి వెళ్ళింది. (పి. పి.)

## సైనిక బలాలకు రిక్రూట్ మెంటు

గుంటూరు, జనవరి 26

సైనిక బలాలకు రిక్రూట్ మెంట్ నాసికా బలానికి పెల్లెన్ దిగువ తేదీలలో ఆయా ప్రాంతాలలో జరుగుతాయి.

పి. యు. దాక పిబ్రవరి 5, 6 తేదీలు, తిరువరం పిబ్రవరి 7 వ తేదీ, పి. యు. దాక పిబ్రవరి 8 వ తేదీ బాపట్ల పిబ్రవరి 11 వ తేదీ పొన్నూరు పిబ్రవరి 12 వ తేదీ, నిడుబవోలు 17, 18 తేదీలు, రాజమండ్రి పిబ్రవరి 20, నర్సాపురపేట పిబ్రవరి 24.

## లఘు పరిశ్రమల నిర్వహణపై తర్ఫీదు

విజయవాడ, జనవరి 25

లఘు పరిశ్రమల మేనేజిమెంటు జరుగుతుంది. తదితర విషయాలలో శిక్షణ ఇవ్వడానికిగాను కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల, సరఫరాశాఖ యాజమాన్యాన ఈనెల 25 వ తేదీన స్థానిక గాంధీనగర్ హిందూ హిందూస్థానీలో తరగతుల ప్రారంభమైనాయి. సేవాధ్యక్షులు పి.టి. శ్రీ కృష్ణన్ నాయర్ తరగతులను ప్రారంభించారు. ఈ శిక్షణ 23 రోజులపాటు సాగుతుంది. అభ్యర్థులకు పరిశ్రమలో ప్రత్యక్ష శిక్షణకూడా యిస్తారు.

## అనుబంధ కళాశాలల తెలుగు పండితులు

ఏలూరు, జనవరి 26

ఆంధ్ర యూనివర్శిటీ అనుబంధకళాశాలల తెలుగు పండితుల సమావేశం ఈ నెల మొదటి వారంలో ఇక్కడ సహవేత్త యు. వి. సి. పరిధిలో క్రింద తెలుగు పండితులు సీనియర్, లెక్చరర్ స్కేలు రు. 300-600 లను అమలు జరపవలసినదిగా అధికారులను అర్థించారు. 1956 ఆగస్టు 17వ తేదీన యూనివర్శిటీచేసిన తీర్మానాన్ని అమలు జరపాలని కోరారు.

## ముప్పాళ్ళలో శ్రీలు సహాయక శిక్షణ శిబిరం

ముప్పాళ్ళ, జనవరి 26

ఈ పూట క్లాస ముప్పాళ్ళ గ్రామంలో జిల్లా మహిళా సంఘపు ఆధ్యక్షురాలు శ్రీమతి లీలం సుబ్బమ్మ అధ్యక్షతను శ్రీలు గ్రామ సహాయక శిక్షణ శిబిరము జరుగుతున్నది.

ఏ పథకాలకైనా క్లాసు ఎనిక అవసర్యక కార్యక్రమములపై మాట్లాడారు. ఈ సంవత్సరం పథకాలు ప్రభుత్వము తీసుకుంటుంది. అయితే రైతులూ అవసరమైన వ్యవసాయ విజ్ఞానాన్ని గురించి తెలుసుకోవాలనే జిజ్ఞాసతో ముందు వచ్చినట్లయితే అధికోత్పత్తి మరింత ఎక్కువగా దోహదం చేసినవారవుతారు.

ప్రతి రైతూ తన పొలంలో పట్టిన పరీక్షకు ఇచ్చి ఆ పట్టిమీద్య లక్షణాలను పట్టి నందుకనేసి తగిన ఎరువులు వాడటం మంచిది. ఒకరకపు దూమికి ఒక రకపు ఎరువు వాడటం మంచిది. ఆదేవిధముగా రైతు ఆధునికమైన పనిముట్లు కూడా సిద్ధము చేసుకుని వారి అక్రమాల నుండి, అనవసర ధర్మలను, దుర్వినియోగమునుండి ప్రజలను పరిరక్షించుకోవడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలనీ, రాష్ట్రపభుత్వం ఉన్నతాధికారులు రాష్ట్ర హోమాశాఖవారు ఏ విధముగా వాడుకోవలనే ఈ పట్టణ పర్యటనను ఆసుపులోనికి తీసుకువచ్చినందుకు వెంటనే పర్యవసర్యాలు తీసుకోవాలని పురజనులు కోరుకున్నారు.

## వెయ్యేళ్ళనాటి పశాసంచయం

తాష్కెంట్, జనవరి 20

మధ్య ఆసియాలోని సమర్కాండ్ సమీపంలో ఉజ్బెక్ పురాతన రాజధాని ఆవశేషాలనాటి విచిత్ర కళా సంచయాన్ని కనుగొన్నారు. దట్టమైన మట్టి పొరక్రింద వాటి దీని కనుగొన్నారు.

ఎవరో ఒక ప్రాచీన చిత్రకారుడు ఒక ఊరేగింపు చిత్రాన్ని చిత్రించాడు ఊరేగింపు ముందు పీనుగునడుస్తున్నది. దాని వెనుక అశ్వాన్ని యెక్కిన ఒక స్త్రీ వున్నది. ఆమె వెనుక ఒక పెద్ద నెక్కిన ఇద్దరు పురుషులు పతాకం పట్టిస్తున్నారు. ఊరేగింపు చివర దృశ్యమానమైన మరికి వున్నారు. ఇది ఒక పెళ్ళి ఊరేగింపు చిత్రమయి వుండవచ్చు పూర్వపు జ్ఞాపకాలు భావిస్తున్నారు.

ఈ నేల మాళిగలో మరొకగోడ మీద సమర్కాండ్ రాజధానిని వెలిపుస్తున్న ఒక దౌత్యోద్యోగి చిత్రంవున్నది. దానిపైన పోర్చుగీస్ లిపిలో, ప్రస్తుత ఉజ్బెకిస్తాన్ భూభాగంలో అప్పటిస్తాన్ పరిపాలనలో వుండిన రాజ్యపు రాజు దగ్గర దూత రాజప్రతినిధులు వెలుతున్నారని వ్రాయబడి వున్నది.

## ఆరు నెలలుగా వృద్ధాప్య భృతి పంపకం ఆపివేత

### గుంటూరు జిల్లా పరిస్థితిపై శాసన సభ్యులు శ్రీ నాగయ్య ప్రకటన

గుంటూరు, జనవరి 26

శాసనసభ్యులు శ్రీ కె. నాగయ్యగారు యీ క్రింది ప్రకటన చేస్తున్నారు.

గుంటూరు జిల్లాలో గత 6 మాసముల నుండి పెన్షన్ దార్లకు వృద్ధాప్య భృతి చెల్లింపు జరపబడలేదు. సవరించు మాసంలో జరిగిన అసెంబ్లీ సమావేశంలో వృద్ధాప్య భృతికి గాను రు. 20 లక్షలు సుంజూరు చేయబడినవి. దీనివలన మా సంతోషం తీరి అందుకుంటారని అందరూ ఆశించారు. జిల్లా కలెక్టరు ఆఫీసులో దర్యాప్తు చేయగా 6 లక్షల రూపాయలు అవసరమవుతుందని ప్రభుత్వానికి తెలియజేసినట్లు డబ్బు వచ్చిన వెంటనే పెన్షన్ దార్లకు పంపుతామని చెప్పారు. నేను ముఖ్యమంత్రికి పెన్షన్ దార్ల దీనావస్థను తెలియజేస్తూ వెంటనే భృతి అందేలాగు చేయవలసిందిగా వ్రాశాను.

ముఖ్యమంత్రి పై కీటు పెన్షనుకు 1966 జనవరి 6వ తేదీన సమాధానం యిస్తూ, నా ఉత్తరాన్ని ముఖ్యమంత్రి చదివారని, అవసర చర్యకు నిమిత్తం అరికట్టాలకు పంపినారని వ్రాశారు.

శనివారం జిల్లాకలెక్టరుఆఫీసులో విషయం తెలిసినట్లుగా యిప్పటికే గుంటూరు జిల్లాలో రెండు లక్షల రూపాయలు అవసరంగా అవసరం అయిందనీ, ప్రభుత్వం డబ్బు మంజూరు చేసే వరకు అవకాశంలేదని తెలియజేస్తారు.

ఇప్పటికే అనోహనం జరుగుతున్నది, భృతిమీద ఆధారపడిన వారిలో ఎన్నో కుటుంబాలు తిండిలేక నష్టపోతున్నారు. మరి దీనావస్థ హృదయ విదారకంగావున్నది. వెంటనే ప్రభుత్వం సహాయపడవలసిందిగా కోరుచున్నాను.

## శ్రీ కోటేశ్వరరావు విజ్ఞప్తి

గుంటూరు, జనవరి 26

"గడచిన 18 సంవత్సరాల్లోను కాంగ్రెసు ప్రభుత్వం దేశంలో దరిద్రం పెరుగుతలను, దొంగ వ్యాపారాన్ని అరికట్టలేక పోయింది. దొంగ వ్యాపారానికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కాంగ్రెస్ నాయకులు అండదండలిస్తున్నారు. దేశంలో రోజురోజుకు పరిస్థితులు విషమిస్తున్నవని అనుకునేవారు రాజకీయ పరిణామాలు విడదీసి చేసే మధ్య తరగతి ప్రజా పీకలదాకా ఇక్కడతో ఈ ప్రభుత్వ లోపభూయిష్ట విధానాలను త్రిప్పికొట్టాల్సిన అవసరముంది." అని గుంటూరు జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వంగలపాటికోటేశ్వరరావు ఎం. ఎల్. ఏ. గారు ఈ నెల 22 వ తేదీ రాత్రి గుంటూరు సంగడి గుంటలో యువజన నాట్యమండలి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఆధ్యక్షతన జరిగిన సభలో ఉపన్యసించారు.

పట్టణ కమ్యూనిస్టు నాయకులు శ్రీ జి. వి. కృష్ణారావు మాట్లాడుతూ అంగీకార యోగ్యమైన కనీస కార్యక్రమంపై దామనకొండ ఇక్కడ లోకేశ్వరాదిక అంశాలనకు పిలుపునివ్వవలసి, కాంగ్రెస్ ప్రభుత్వ దమనాలకు పిలుపునిచ్చారు. కార్మికులు ముట్టించుటకు ఆ పిలుపునందు కొని పెద్ద ఎత్తున ఆందోళన జరుపుటకు ప్రజలంతా సిద్ధంగావుండాలని విజ్ఞప్తి చేశారు.

తదనంతరం సంగడిగుంట యువజనసంఘ సుందరి వారిచే 'పరివారి' నాటిక నాటిక ప్రదర్శింపబడింది.

## కరీంనగరం - నిజామాబాద్ రూట్‌లో బస్సులు పెంచాలి

కోరుట్ల, జనవరి 25

కరీంనగర్-నిజామాబాద్ రూటులో నడుస్తున్న బస్సులు పరిశోధన చేసి ఇప్పుడుండలో ప్రయాణీకులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. వారు ఉదయమునుండి పొద్దుకాలం వరకు బస్సులకై నిరీక్షించడం పర్యవసానమైపోయింది. ఈ రూటులో బస్సుల సంఖ్య చాలా తక్కువ. అయినా నడుస్తున్న బస్సులన్నీ ఎప్పుడూ క్రమముగా నడిచుట సమయమునకు వచ్చినవారుపోవు. బస్సులకై నిరీక్షించి వారిలో సీటు దొరకక మరొక రోజుగానుక వేచియుండి వచ్చవలసి యాత్రలను గురి యగుచున్నారు. ముఖ్యముగా జగిత్యాల-పెద్దపల్లి ప్రాంతంలో ప్రయాణీకులు ముఖ్యంగా స్త్రీలు కష్టాలు పడవలసి వస్తుంది. దుకాణాలు వారిచే యమయాతన పడవలసినదే.

ఈ కష్టాలను ఆర్. టి. సి. అధికారులకు మరచి చేయుచున్నా ఏ మాత్రము న్యాయము చేయారు లేదు. కావున యినైనా ఎంత మాత్రము ఆలస్యము చేయక ఈ రూటులో బస్సులు పెంచాలని ముఖ్యముగా జగిత్యాల, పెద్దపల్లికి ఒక లోకలను ప్రత్యేకంగా ఏర్పరచాలని ఆర్. టి. సి. అధికారులకు ప్రజల విజ్ఞప్తి చేయుచున్నారు. (పి. పి.)

## గుంటూరు పట్టణంలో రౌడీల స్వైరవిహారం

### అమాయక ప్రజలు అనేక విపత్తులకు లోనవుతున్నా, పోలీసు శాఖ నిర్లక్ష్యం

గుంటూరు, జనవరి 26

అంధ్రలో గుంటూరు పట్టణము అనేక వేలమంది విద్యార్థులతోను, ఉద్యోగులతోను, వ్యాపారస్థులతోను, ఇతర నిమిత్తాలతోను నలుప్రాంతాల నుండి వచ్చిపోవు ప్రజలతో జన సమ్మర్దంగా ఉండే పట్టణంకాని గతంలో లేనిది ఈ పట్టణంలో యిప్పుడు కొందరు వ్యక్తి రౌడీ శక్తులు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి రౌడీ యిజం స్వైరవిహారం చేస్తూంది.

ముఖ్యంగా బస్టాండ్, రైల్వే స్టేషన్, జనరల్ హాస్పిటల్, సినిమా హాళ్ళవద్ద నానాటికి రౌడీయిజం చేస్తున్నవారి దౌర్జన్య వర్తనా తీవ్రంగా పెచ్చుమీరి పోతున్నాయి.

ప్రజలు ఈ రౌడీలు చేస్తున్నదానికి డబ్బు కోల్పోతూ, అనేక విధముల బాధపడుతున్నారు. పట్టణ ప్రముఖులు ప్రజలు సినిమా హాళ్ళవద్ద, బస్టాండ్‌కెళ్ళు ఇష్టమొచ్చిన మాటలకు మోసపోయి టికెట్లుకొని చివరికి డబ్బుపడిపోయి మర్యాదలూ, కోల్పోవడమేగాక ప్రయాణాన్ని కూడా వాయిదా వేసుకోవలసి వచ్చిన సందర్భాలున్నాయి.

సినిమాలకు వెళుతూగా సంసార స్త్రీలు రావడము కనుమరుగవుతుంది. వారి పరిస్థితి కనిపిస్తే, వారా మాటలాడడము, అసభ్య దర్శనాలు దిగడం, రిక్షాలలో వెళుతూ వుండే రిక్షాలలో పరవసించే కూర్చొని రిక్షా వారిని బెదిరించి ఎక్కడికో తీసుకొని పోవడానికి వెనకకు పోవడంవంటి దౌర్జన్యకర్మలకు పాల్పడుతూ మరి ప్రదేశాలలో గూడా జరుగుతున్నాయి.

ఇంత కోలాహలమైనా ప్రజలు ఎవరూ కాంటుబున్నా రక్షణ యివ్వవలసిన పోలీసు వారు తమకు తెలియనట్లు ఉండడంలో అంతరార్థం ఏమిటని పట్టణంలోనివారు ప్రశ్నిస్తున్నారు. పెద్దమనుషులుగా పేరుగల వారు కూడా రౌడీలు మరి వారి దుర్మార్గాలకు దుర్యోధనులనుకుని ప్రజలను పరిరక్షించడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలనీ, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు రాష్ట్ర హోమాశాఖవారు ఏ విధముగా వాడుకోవలనే ఈ పట్టణ పరిస్థితులను అదుపులోనికి తీసుకువచ్చడానికి వెంటనే నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని పురజనులు కోరుకున్నారు.

## తిరుపతిలో శ్రీత్యాగరాజ ఆరాధనోత్సవాలు

తిరుపతి, జనవరి 26

తిరుపతి కల్యాణకట్ట మిగ్రా సంఘం వారి ఆధ్వర్యమందిరమందు జనవరి 18 నుండి 21 వ తేదీవరకు శ్రీ త్యాగరాజ స్వాములవారి ఆరాధనోత్సవములు కల్యాణకట్ట మిగ్రా సంఘమువారు నిర్వహించబడినవి.

ఈ రోజు రోజూ జరిగిన ఆరాధనలో శ్రీయుతులు గాన సరస్వతి మంగళంపల్లి బాల మురళీకృష్ణ, ప్రాణనాయక (భజన) ఎస్. ఎస్. కాలాంతరమణ్యశర్మ, మద్రాసు బి. ఆర్. కృష్ణన్, పి. నారాయణస్వామిగారు, శ్రీయుతులు గాన సరస్వతి రమణా రావ్, బెంగుళూరు సంగీత రత్నకళా యూనాలజీ, త్యాగరాజ రాధాసిద్ధాంతి పురస్కారాలు పొందిన సత్యనారాయణ, ప్రాణనాయక (భజన) ఎస్. ఎస్. కాలాంతరమణ్యశర్మ, మద్రాసు బి. ఆర్. కృష్ణన్, పి. నారాయణస్వామిగారు, శ్రీయుతులు గాన సరస్వతి రమణా రావ్, బెంగుళూరు సంగీత రత్నకళా యూనాలజీ, త్యాగరాజ రాధాసిద్ధాంతి పురస్కారాలు పొందిన సత్యనారాయణ, గురుమహా పాలగాలు ప్రాణనాయక (భజన) ఎస్. ఎస్. జ్యోతిర్మయాలు రాధాకృష్ణ శాస్త్రి, సుధాకర మలేశ్వరరావు భాగవతార్లు నాగేశ్వరరావు జరిగాయి. వీటికి ఆరాధనోత్సవాలు మా నిర్వాహకులు శ్రీయుతులు అన్నవరపు రామస్వామి శ్రీ. సుబ్రహ్మణ్యం, పి. మునిరత్నం, పి. మునిరామయ్య, కె. సుబ్రహ్మణ్యంగారు సమయోచితంగా వ్యవహరించారు. రాజమండ్రి పి. కమలాకర రావు, మహాదేవ సుబ్బరాజు, పాలకొల్లు కృష్ణమూర్తి, కంచి మునిరాజు మృదంగ వాద్యములతోనూ, కడుపర్తి యస్. కె. కృష్ణమూర్తి కంజీర, గుడిపాటి టి. పి. అడుగరి పుట్టు వాద్యములతో పాల్గొన్నారు.

20 వ తేదీ తంబాళపల్లి నాదస్వర బృందం ఎలాపల శ్రీ యస్. పి. సనకనరసింహ రావు నాదస్వరము, శ్రీ యస్. జి. దక్షిణామూర్తి, శ్రీయుతులు యస్. నటరాజ్ స్వామి వెంకట్ రావు నాదస్వరములో శ్రీ త్యాగరాజ స్వాములవారి కీర్తనలు జరిగినవి. ఉత్సవ సమయాలు సమీప గ్రామాలనుండి కూడా వేలమంది కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

కోయిలకుంట్లజిల్లా ఆవిసరి తాలూకాలో పిడుగుపాటు మానంతో కలవాల్లు 11 మంది మరణించారు.

## ఫిబ్రవరి 2 న నిరసన దినం

### కడపజిల్లా టీచర్లుగిల్డు తీర్మానం

కడప, జనవరి 26

కడపజిల్లా టీచర్లుగిల్డు కార్యవర్గ సమావేశం జనవరి 23 న శ్రీ డి. కొండారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది.

ఇంటిగ్రేటెడ్ స్కీములవలన ఏర్పడిన ప్రమాదాన్నుండి వెలుగులోకి గ్రేడు ఉపాధ్యాయులను కాపాడాలని. వారు రిటైరయినంతవరకూ చూడాలని ప్రభుత్వాన్ని కోరుకూ తీర్మానించారు.

హయ్యర్ గ్రేడు కాలాన్ని, అర్హత మార్పులను 110-180 స్కేలు అమలుపరచవలసినదని ఎస్. ఎస్. ఎల్. సి. క్వాలిఫికేషన్ నిమిత్తము లేదన్న జి. ఓ. అమలుజరపవలసినదని ప్రభుత్వాన్ని కోరారు. లోయర్ గ్రేడు వ్యాయామోపాధ్యాయులకు, 100 రూ స్కేలు అమలుపరచవలసినదని, హయ్యర్ పాఠం తరగతులు తీసుకొన్నదాకా రు. 10 రూ స్పెషల్ అలవెన్సు యివ్వవలసినదనికోరారు.

జిల్లా ఎలిమెంటరీ యూనియన్లోని పాత్రలలో పనిచేయు ఉపాధ్యాయుల బదిలీలలో న్యాయపరిధి వ్యవధిని కలుగజేయునట్లు మరియు, బదిలీలు కాలిన వారి బదిలీలు క్రొత్తగా చేసే స్కూలులలోను స్పెషల్ ఫీజు మినహాయింపు చేయవలయును, దరిపోయిన ఉపాధ్యాయులకు 1961 ముందు రిటైర్ అయిన ఉపాధ్యాయులకు పెన్షన్ స్కీము అమలుపరచవలయునని కూడా ప్రభుత్వాన్నికోరారు.

పీఆర్యు మరియు జూనియర్ టీచర్ పెర్సింగ్ పొందుచున్నవారిపైనుండు విద్యార్థి విద్యార్థినులకు వైద్యము మంజూరు చేయవలయునని తీర్మానించారు.

ఫిబ్రవరి 2 వ తేదీన నిరసన దినం పాటించుట్లు తీర్మానించారు.

## ఉత్తరప్రదేశ్‌లో మూడు ఇంజనీరింగ్ కళాశాలలు

మీరట్, జనవరి 26

త్వరలో మీరట్, మథుర, లక్నోలలో ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పబడుతాయని, ఇవి రాష్ట్రపు ప్రణాళికలోని ప్రతిపాదనలలో తమ కార్యకలాపాల్ని ప్రారంభించుకుంటాయని తెలియస్తున్నది.

యూపీలో కళాశాల నిర్మాణానికి నాన్ రాష్ట్రప్రభుత్వం 470 ఎకరాల భూమిని కేటాయించింది. అలాగే లక్నోలోనూ (81) మంది విద్యార్థులకు అనుగుణంగా రీజనల్ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పేందుకు ఏర్పాట్లు జరుగుతున్నవి. అయితే మీరట్‌లో మాత్రం ఇంత వరకు ఎటువంటి పనులే లేవు. రాష్ట్ర ప్రభుత్వం ఏమీ మాట్లాడటంలేదు.

## ఫిబ్రవరి 13 వ తేదీన 'బాలికల విద్యాదినం'

### సరోజినీ నాయుడు జయంతి:

### వివిధ జిల్లా శాఖలకు, ఇతర మహిళాసంస్థలకు ప్రదేశ్ మహిళాసమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 25

ఫిబ్రవరి 13 వ తేదీన శ్రీమతి సరోజినీనాయుడు జయంతిని "బాలికల విద్యాదినం"గా జరుపవలసినదని, అన్ని జిల్లాల్లోని రాష్ట్ర మహిళా సమాఖ్య శాఖలు, ఇతర మహిళాసంస్థలవారు ఐక్యంగా ఈ దినోత్సవాన్ని జరిపి స్త్రీ విద్యావిస్తృతికి తీసుకోవలసిన ప్రత్యేక దర్శనను ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆర్గనైజింగ్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

ఆర్గనైజింగ్ కమిటి సమావేశం సమాఖ్య అధ్యక్షురాలు డాక్టర్ శ్రీమతి ద్వారా జనవరి 23 న అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రారంభంలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఆకస్మిక నిర్యాణానికి గాఢ సంతాపం వెలిబుచ్చుతూ, వారి సతీమణి శ్రీమతి లలితాశాస్త్రికి తమ సానుభూతిని అందజేశారు.

ఆర్గనైజింగ్ కమిటి సమావేశం సమాఖ్య అధ్యక్షురాలు డాక్టర్ శ్రీమతి ద్వారా జనవరి 23 న అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రారంభంలో శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఆకస్మిక నిర్యాణానికి గాఢ సంతాపం వెలిబుచ్చుతూ, వారి సతీమణి శ్రీమతి లలితాశాస్త్రికి తమ సానుభూతిని అందజేశారు.

## శ్రీమతి ఇందిరాగాంధికి అభినందనలు

భారతదేశ ప్రధాని పదవికి ఎన్నికయిన తొలిమహిళ శ్రీమతి ఇందిరాగాంధిని అభినందిస్తూ, నేటికి అనేక పాంపిక దురాచారాలకు బలిపోతున్న భారతీయ మహిళ అభివృద్ధికి ఆమె ప్రత్యేక కృషిచేస్తారని, పాంపికంగా ఆర్థికంగా స్త్రీ సమాన ప్రతిపత్తిని పొందడానికి అవకాశాలను తమ పరిపాలన కాలంలోనూ పొందిస్తారని యీ సమాఖ్య వారు ఆశిస్తున్నారు.

భారతీయ మహిళాసమాఖ్య డిసెంబర్ 18 న సరోజినీదేవి జయంతి "బాలికల విద్యాదినోత్సవం"గా జరుపాలని పిలుపునిచ్చింది. అనేకమంది మేరకు హైదరాబాదులో ప్రదేశ్ మహిళా సమాఖ్య, క్షత్రియ మహిళా సంఘం, దళ్యం, వి. ఆర్. సి. యే. వి. యీ మూడు సంస్థలూ కలసి 13 వ తేదీ జరపాలని నిర్ణయించాయి. ఇదివరకే పాఠశాలల్లో వారికి ఉపయోగపడేటట్లు ఇస్తారని.

12. ప్రతి పాఠశాలకు ఒక గదిమూలను దోర్దనోపకరణములు, అలంకరణ రిజిస్టరులు గుండుసూదులు, బొమ్మలు, తెల్లకాగితములు, వెలవరి పాఠాలు, కలాలూ బల్లా పటములు, జాతీయ నక్షత్రములు వస్తుయిచేయాలి.

13. శోభనానికి ఉపయోగించేపాలు, కొళ్ళకలు, పిటి దర్శనాలు, జాల్సీలు, గుసగుసలు వగైరా వస్తుయిచేయాలి.

14. ఆటవస్తువులు: చిప్పంగు కోళ్ళు, రింగులు మొదలైనవి వస్తుయిచేయాలి.

15. సమీప మహిళా శ్రేణులతో ఒక ఉపాధ్యాయి మానవత్రిక పెట్టాలి.

16. సమితి ఉపాధ్యాయులు జీతము నిలుపు 24వ తేదీనాటికి తీసుకొని ఆలస్యము జరగకుండా నెలాఖరుకు జీతాలు అందేటట్లు చూడాలి. (పి.పి.)

## కిరసనాయిల్ కొరత

మంగళగిరి, జనవరి 26

గుంటూరుజిల్లా మంగళగిరిలో గత పదిహేను రోజులుగా ప్రజలు కిరసనాయిలుక

# రేడియో

## ఆదివారం, జనవరి 30

శక 1887 ★ మాస 10

### విజయవాడ

357.1 మీ 841 కిలోసై.)

ఉదయం: 6.30 సుప్రభాతం (వసంత విశేషాలు) 6.40 ఆం. వా: 6.45 భక్తిరంజని-నారాయణతీర్థుల తరంగాలు; 6.55 సూక్తి ముక్తావళి; 7.00 తె. వా: 7.15 ప్రాంతాలు; 7.30 అమరవాణి; 7.45 సుబ్బ వంగీత్; 8.00 ఆం. వా: 8.15 హిం. వా: 8.30 బొమ్మరిల్లు; 9.50 (వసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 భక్తిగీతి కృష్ణ మూర్తి; 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన (వసార సమాప్తి

3.00 హైదరాబాద్ వలె: 4.00 (వసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక (వకటనలు: 6.00 ఆం. వా: 6.05 వాద్యబృందం; 6.15 ప్రాం. వా: 6.25 (వస్తుతాంశము: (హి.రిలే) 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా: 7.15 దీక్ష; 7.25 ముఖ్య (వకటనలు; 7.30 వరవ వినోదిని; 7.45 రాత్రి వికాస వేదిక; 8.00 ధ్రి. రిలే; 8.15 వాద్యబృందం; 8.30 పిల్లల సంగీతం; 8.35 (వస్తుతాంశం; 9.00 ఆం. వా: 9.15 ఆంగ్లం; 9.30 హైదరాబాద్ వలె: 10.30 ఆం. వా: 10.35 వాతావరణసూచన. జనగణమన, (వసారసమాప్తి

### హైదరాబాద్ - ఎ

(405.4 మీ (740 కిలోసై.)

ఉదయం: 6.30 వందేమాతరం; కార్యక్రమ వివరణ; 6.40 ఆం. వా: 6.45 వి.రిలే; 6.55 సూక్తిముక్తావళి; 7.00 తె. వా: 7.15 లలిత సంగీతం; 7.30 అమరవాణి; 7.45 ధి. మి. వయోలిన్; 8.00 ఆం. వా: 8.15 సంకీర్తనం; 8.30 మరాటీ శ్రోతలకు; 9.00 వాతావరణ సూచన; 9.01 బిర్యోనకేయీ; 9.30 కన్నడశ్రోతలకు; 10.00 హిందూస్థానీ గాత్ర సంగీతం; 11.00 (వసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 చిత్రజగత్; 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 (పాదేశ్ సంగీత్; 2.10 ఉ. వా: 2.20 దాదవినోదం; 3.00 శ్రీకృష్ణ లీలాతరంగిణి - సంగీత రూపకం; 4.00 సమాప్తి.

